Reg. No. 1118.
Founder: K. NAGESWARA RAO

# శ్రీ ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 15-10-42 * No. 180

# మనము చేయతగినదంతయు చేసితిమా?

## బ్రిటనుకు సర్ జార్జి ఘస్టరు ప్రశ్న

### భారతమంత్రులకే పూర్తి అధికారములనిచ్చి వారికి తోడ్పడుట అవసరము

### భారతదేశంలో బ్రిటిష్‌వారు నాయకత్వం కోల్పోవుచున్నారను హెచ్చరిక

లండను, అక్టోబరు 14:—

**భారతదేశముగూర్చి కామన్సుసభలో జరిగిన చర్చగురించి కొంతకాలం ఇండియాప్రభుత్వం ఆర్థికసభ్యుడుగ పనిచేసిన సర్ జార్జి ఘస్టరుగా రిక్రింది లేఖను లండను టైమ్సు పత్రికకు వ్రాసిరి.**

#### నిరుపయోగమైన చర్చ

"గతవారం పార్లమెంటులో ఇండియాను గురించి జరిగినచర్చను మీరు నిరుపయోగమైందిగా వర్ణించటం బాగాఉంది. ఈ మన అభిప్రాయంతో చాలామంది యేకీభవిస్తారని గూడా నానమ్మకం. బ్రిటిషువారు మాటలలోను చేతలలోనుగూడా సమయానుకూలముగా సంచరించలేక పోతున్నారని నాకు గాఢమైన నమ్మక మేర్పడ్డది. కాంగ్రెసు తిరుగుబాటును ఆపటానికి కఠినమైనచర్య లవలంబిస్తున్నామంటే తిరుగు జెప్పేవారు లేరు. కాని క్రిప్సు రాయబారాలను ధ్వంసంచేయటానికి గాంధీగారుపూనుకున్నారా అనే విషయాన్ని గురించి అమెరికా రెండుకు వాదంలో దిగాలో నాకు బోధపడలేదు. కాంగ్రెసు యేమి ఆలోచించి సిద్ధంచేసింది ముఖంఉంది - అద్దం ఉంది చూడండని ఆ సందర్భాలన్నీ ఒక శ్వేతపత్రంలో ప్రకటించి, విమర్శకులు మన మేమో కఠినచర్య లవలంబించటానికి సాహసగల్పిస్తున్నామనకుండా చేయరాదా?

#### బ్రిటిషు ఔదార్యం

ఇకను కర్నలు స్టాన్లీగారు కొప్ప ఉపన్యాసంచేస్తూ బ్రిటిషువారు యెంతో ఔదార్యంతో సంచరిస్తున్నారని, తమ వాణిజ్యలాభాలన్ని పోగొట్టుకోటానికి యిష్టపడిరని, లాంకషైరు పత్తివర్తకం మాటయెత్తి ఏమేమో ప్రసంగించినందువల్ల మన కేమిన్నీ లాభంలేదు. వర్తక వాణిజ్యములకు సంబంధించినలెక్కలను దీస్తే బ్రిటిషు లాభాలు లెక్కజెయ్యకుండా ఇప్పటికిరువది యేండ్లనుండియు భారతదేశం యిష్టప్రకారమే ఆర్థిక విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలుస్తుంది. 1914 కు పూర్వం ఇండియా 300 కోట్లగజాలపైగా నూలుబట్టలను తనుమతిచేసేది. అదంతా గాలవరకు బ్రిటిషుదేశంనుంచే. అటువంటిది యీ యుద్ధానికిముందు 80 కోట్ల గజాలకు పడిపోయింది. జపానునుంచి దిగుమతిఅయ్యేదానిలో సగంకంటె కొంచెం యెక్కువ. ఇందువల్ల లాంకషైరులో నిరుద్యోగం యేర్పడి నాశనమైపోయింది. ఇటువంటిపరిస్థితిలో బ్రిటిషువారు ఇండియా విషయంలో అనుసరించే విధానం అంతా బ్రిటిషు పరిశ్రమల లాభం మరసులోనుంచుకొని జరుగుతున్న దనటం దురదృష్టమే. ఇండియాఎడల ధర్మకర్తృత్వ బాధ్యతలేమండ పరస్పరవాణిజ్యలాభముల మీద బేరములు జరిగినట్లయితేమనకేయెంతో లాభపాటిగా ఉండేది.

#### అమెరికా వ్యాఖ్యలు

మరోవిషయం యేమిటంటే మనం భారతదేశం విషయంలో అనుసరించే విధానంలో అమెరికాపత్రికల వ్యాఖ్యల మూలంగా మనం మార్చుకోవాలనే ధోరణి కొందరు కనుబరచిరి. అది సరియైన ఆలోచనకాదు. మనము యేదియు క్రమమని నమ్ముతున్నామో ఆ ప్రకారం సంచరించవలసిందేగాని అమెరికాపత్రికలు మనలను గురించి యేమి చెపుతున్నవనే విషయం ఆలోచింపనక్కరలేదు. అట్లా అనటంలో బైటివారి అభిప్రాయాన్ని మనం లక్ష్యం చేయనక్కరలేదని కాదు. మనము ఒకవిధానాన్ని నిశ్చయించుకొని అది యితర దేశాలవారు చక్కగా గ్రహించేటట్లు చేసినట్లయితే అప్పుడు యేదైనా అభివృద్ధి సూచనలు జేయటానికి అవకాశం ఉండును. అమెరికా సంయుక్తరాష్ట్రాలకు ఇండియాలో యేమిజరుగుతున్నదో అక్కరలేదనిగాని "యీ విషయంమీకు సంబంధించినది కాదు, యిది మాపని, మీరేమీ జోక్యం కలుగజేసుకోరాదు." అని మనమనటంగాని సబబుగాదు. వారీవిషయంలో ఒక కొన్నరెన్సు జరిపేటట్లయితే మనకు సమ్మతమే. అందువల్ల సంగతి సందర్భాలు బాగాగ్రహించటానికి అనేకవిధాల అది తోడ్పడుతుంది. అప్పుడే చివరకు బాధ్యతఅంతా బ్రిటిషు భుజస్కంధాలమీదనే ఉండదని దాన్ని యితరులమీద వేయవీలులేదని, నైతిక బాధ్యతలను విసర్జింపజాలరని తెలుస్తుంది. కాని యీ మధ్య జరిగిన పార్లమెంటు చర్చలలో మన మిప్పుడేమి చేయవలెననే అంశాన్నిగురించి తగినంత శ్రద్ధ వహించినట్లు కనిపించదు. మన మిప్పుడు అవలంబిస్తున్న మార్గం సరియైనదనటానికి ఆధారం గత శతాబ్దములలో మనము చేసిన ఘనకార్యముల జూపించిగాని, మన రాజకీయ ప్రత్యర్థులు తప్పుదారి పోతున్నారని చెప్పిగాని లాభములేదు.

#### కార్యాచరణమార్గము

మన మిప్పటికిని భవిష్యత్తునకును గూడ ఒక కార్యాచరణమార్గమును సరియైనదానిని యేర్పరచుకొనుట అవసరము. భారతదేశంలో ప్రధానమైనవారందరును అంగీకరించిన రాజ్యాంగ విధానము యేర్పడినతేత్పరాజ్యపాలనాబాధ్యతను పూర్తిగ భారతమంత్రులకు వదలి వేయజాలమనియు, అప్పుడే మనము యుక్తమైన సిద్ధాంతమునుసరించిన వారమగుదుమనియు, అప్పుడే దేశమున అల్లకల్లోలము జనించదనియు మనము నమ్ముచున్నాము. ఇది యెవ్వరును కాదనజాలరనియే నా నమ్మకము. ఇటువంటి రాజ్యాంగ విధానము యేర్పడే లోపల అచ్చమైన భారతీయప్రభుత్వమును స్థాపించవలెనని కోరుచున్నాము. యుద్ధప్రయత్నముల నాయకత్వమును, రాజ్యాంగ బాధ్యతయు మనయందే యుండవలెను. అయితే మనము యీ ప్రయోజనములు సఫలము జేయుట కవలంబించిన మార్గముతో తృప్తిజెందగలమా? అచ్చమైన భారతీయ ప్రభుత్వమును స్థాపించి దానిని బలపరచుటకు చేయగలంతపనిని చేసితిమా? యుద్ధములో సరియైన నాయకత్వమును ప్రోత్సాహకరముగ నుండుదానిని ప్రకటించితిమా? నైస్రాయి కొన్సిలులో ముఖ్యమైన హోం, ఫయినాన్సుశాఖలు యింకను బ్రిటిషుఉద్యోగుల చేతులలోనే ఉన్నవి. ఇది యిట్లా జరుగుతుండవలసినదేనా?

#### మన నాయకత్వము

మననాయకత్వము యేవిధముగానున్నది? పెరలుహార్బరు విచ్ఛిత్తితో మన ఆలోచనలన్నీ కుంపటివేళ్లతో తెగి మలయా, సింగపూరు గూడా పోవటానికి కారణమైందను కుందాము, పోనీ.— ఇండియాలో 1939 నుండి గూడా సరియైన దృష్టితో అవసరాన్ని గమనించి యుద్ధప్రయత్నాలు చేసియున్నట్లయితే, ఇండియను డివిజన్లను సుశిక్షితములైనవాటిని బర్మాకు పంపి శత్రువును నిరోధింపలేకపోయేవాళ్లమా? భారతదేశంలో యుద్ధోత్పత్తిని మొదటినుంచి గూడా సరియైనదృష్టితో జరపలేదు. కర్నలు జాన్సను, అమెరికాప్రతినిధి, క్రిందటి యేప్రిలులో విమర్శిస్తూ 'ఇండియా యుద్ధోత్పత్తికి చాల పనిచేసెనుగాని అది శాంతిసమయానికి సరిపోయేపని' అనెను. అదేమిన్నీ బాగాలేదు. మనము మర్మము లేకుండవలెను. మనము ప్రోత్సాహకరమగు నాయకత్వ

(3-వ పేజి చూడుడు)

## లండనులో జెనరలు స్మట్సు

### రైలుబండి దిగగానే సరాసరి మంత్రివర్గ సమావేశానికి వెళ్లిరి

లండను, అక్టో 14:—

దక్షిణాఫ్రికాప్రధాని జనరలు స్మట్సు గారు విమానాశ్రయమున దిగగానే రైలులో లండనుకు ప్రయాణ మైనట్టిరి. స్టేషనువద్ద చర్చిలు, ఆట్లీ, అమెరీగార్లు వీరికి స్వాగత మొసగిరి. సంప్రదాయము ననుసరించి స్మట్సుగారు మొదట లండనులోని ఆఫ్రికా హవుసునకువెళ్ళి అటుపిమ్మట ఇతర కార్యక్రమములు జరుపవలసియుండెను. కాని స్మట్సుగారు ఆ సంప్రదాయమును పాటింపక సరాసరి చర్చిలు ప్రభృతులతో కలసి నైటుహాలుకు వెళ్లి అచ్చట ప్రత్యేకముగ ఏర్పరుపబడిన యుద్ధ మంత్రివర్గపు సమావేశమున పాల్గొనిరి. యుద్ధస్థితిని గురించి జెనరలు స్మట్సుగారు తన అభిప్రాయములను మంత్రివర్గమునకు తెలిపిరనియు, ఈ మంత్రివర్గ సమావేశం ఇంతవరకు జరిగిన సమావేశములలో ముఖ్యమైనదిగ పరిగణింపవచ్చుననియు రాజకీయప్రముఖులు చెప్పుచున్నారు. మంత్రివర్గ సమావేశము ముగియగనే స్మట్సుగారు ఆఫ్రికా హవుస్‌కు వెళ్లిరి.

#### కెయిరోలో రెండుదినములుండిరి

లండను, అక్టోబరు 14:—

లండనుకు వచ్చుటకు పూర్వము స్మట్సుగారు రెండుదినములు కెయిరోలో గడిపిరనియు యుద్ధమంత్రివర్గపు సభ్యులు కాసి, రాయబారి సర్ మైల్సు లాంప్సను, సేనాని అలెగ్జాండరుగార్లతో సంభాషణలు జరిపిరనియు తెలియుచున్నది.

#### రాజుగారిని సందర్శించుట

నేటిదినం స్మట్సుగారు బకింగుహాం పాలెస్‌లో రాజుగారినిసందర్శించి వారితో ఆల్పాహారములు గైకొనిరి.

#### కొన్నిదినములు మాత్రమే లండనులో నుండెదరు

స్మట్సుగారు కొన్నిదినములు మాత్రమే లండనులో నుండెదరని అధికారరీత్యా తెలుపబడెను. దక్షిణాఫ్రికాలో ఆర్థికశాఖా మంత్రి హోమియరుగారు తాత్కాలికముగ ప్రధాని బాధ్యతలను వహించియున్నారు. స్మట్సుగారి కుమారుడు కాప్తనుజాన్‌స్మట్సు గారు తండ్రికి అంగరక్షకుడు వీరితోకలసి లండనుకు వచ్చియున్నారు.

## ఇండియా, బర్మా బిల్లు

### ప్రభువులసభలో మొదటిరీడింగు

#### త్వరలో ఇండియావిషయమై చర్చ జరుగును

లండను, అక్టోబరు 15:—

కామన్సులో నామోదింపబడి యుండిన ఇండియా, బర్మా (లెంపారరీ ఆండ్ మిస్‌లేనియస్) బిల్లు నేడు ప్రభువులసభలో ప్రతిపాదింపబడెను. సభవారు మొదటిరీడింగు నామోదించిరి. ఇకముందు జరుగు సమావేశములలో రెండవరీడింగుపై ఇండియావిషయమై చర్చ జరుగవచ్చును.

## చైనా - బ్రిటను

### ప్రత్యేకహక్కుల విసర్జన

#### హాంకాంగు తిరిగి చైనాప్రభుత్వానికి యిచ్చివేయబడదు

లండను, అక్టోబరు 14:—

చైనాలో బ్రిటిషువారికి గల కొన్ని ప్రత్యేక హక్కు స్వాతంత్ర్యములు వదలుకోబడునని బ్రిటిషువిదేశాంగ సహాయ కార్యదర్శియగు రిచర్డులాగారు నేడు కామన్సు సభలో చెప్పిరి. ఈ విషయమై అమెరికా ప్రభుత్వమున్నూ బ్రిటిషుప్రభుత్వమున్నూ అక్టోబరు 9 తేదీని ప్రకటనచేసియుండెను ఈప్రత్యేకహక్కులను బ్రిటిషువారు వదలుకొనుచు ఒక ఒడంబడికను చైనా ప్రభుత్వంతో వ్రాసికోబడును,- ఈ ఒడంబడికచిత్తుముసాయిదాను పార్టీ చర్చించుటకు చైనా ప్రభుత్వంతో త్వరలోనే సంప్రతింపులు జరుపబడును-అని రిచర్డులాగారు చెప్పిరి.

ఇందువల్ల ఇంగ్లాండులోను ఇతరదేశాలలోను ఎక్కువగా సంతృప్తికలిగినది కార్మికపక్ష సభ్యులకు ఛామసుగారు చెప్పిరి.

ప్రత్యేక హక్కులు బ్రిటిషువారు చైనా ప్రభుత్వ పరిపాలిత రాజ్యంలో మాత్రమే వదలుకొను చున్నారు గాని, హాంకాంగును బ్రిటిషువారు వదలుకొని చైనాకు తిరిగి యిచ్చివేయుటలేదని రిచర్డులాగారు చెప్పిరి.

హాంకాంగును కూడా వదలుకొని చైనాకు యిచ్చివేసినయెడల బ్రిటిషువారి యెడల ఇంకను ఎక్కువ సదభిప్రాయము లోకానికి కలుగునని కార్మికపక్షసభ్యులకు సోరెన్సను గారు పల్కిరి.

రిచర్డులాగారు:—అది కేవల మొక ప్రత్యేక విషయం. ఇటీవల అమెరికా ఇంగ్లాండులు చేసిన ప్రకటనకున్నూ దానికిన్ని సంబంధం లేదు.

## వెనుస్టాన్లీవద్ద పోరాటము

నైరృతి పసిఫిక్కు, అక్టోబరు 15:—

న్యూగినీ దీవిలో ఒవెనుస్టాన్లీ పర్వతప్రాంతములో టెంపిలుటను క్రాసింగు వద్ద జపాను పటాలములున్నూ ఆస్ట్రేలియను సేనలున్నూ తీవ్రముగా పోరాడుచున్నవి.

తెలుగుచిత్రకళామతల్లికొక అపూర్వకానుక

అక్టోబరు 19 విడుదల

శ్రీరాజరాజేశ్వరీవారి

సుమతి

డైరెక్టర్-కె. నాగభూషణం

ప్రతిభార్య, ప్రతిభర్త-కుటుంబరంగంలో సభ్యులంతా వచ్చి చూచి ఆత్మబలానికి సంబంధించిన ఒక అపూర్వ సందేశాన్ని అందుకొని పోవాలి సుమా!



—: విడుదల కేంద్రాలు :—

శ్రీదుర్గాకళామందిరం ... బెజవాడ
బృందావనటాకీస్ ... బందరు
బాంబేటాకీస్ ... గుంటూరు
శ్రీసత్యనారాయణటాకీస్ తెనాలి
జయాటాకీస్ ... రాజమండ్రి
క్రౌన్‌టాకీస్ ... కాకినాడ
శ్రీరామకృష్ణటాకీస్ ... ఏలూరు
శ్రీకృష్ణసినిమా ... విజయనగరం
రాజేశ్వరీటాకీస్ ... సికింద్రాబాదు
శ్రీవినాయకసినిమా ... నెల్లూరు
సాగరటాకీస్ ... బెంగుళూరు

—: తారాగణం :—

కన్నాంబ, సి. ఎస్. ఆర్. బ్లాక్, లలిత, రామకృష్ణశాస్త్రి, ఆరణి, పద్మావతీదేవి, శేషగిరి, సుబ్బారావు మొదలయినవారు.

Sole Proprietors:

SARASWATI TALKIES LTD.,

H. O. BEZWADA. | Branch: Gandhinagar, Bangalore City.

## "రష్యాను జర్మనీ జయించజాలదు"

### రెండోరంగం ఆవశ్యకతగూర్చి విల్కీ ప్రకటన

వాషింగుటను, అక్టోబరు 15:—

**మిత్రమండలి రాజ్యాలయందు పర్యటనమొనర్చి వాషింగుటను తిరిగి వచ్చిన వెండలు విల్కీగారు ఈ యుద్ధంలో రష్యాను జర్మని జయించజాలదను అభిప్రాయం ప్రకటించిరి.**

#### రెండవరంగం విల్కీప్రకటన

రెండవరంగమును గురించి విల్కీగారు నేడిట్లు తెలిపిరి:—

"సాధ్యమైనంత త్వరలో జర్మనీకి రెండవ రంగం కల్పించవలెననుటయే నా తాత్పర్యము. రష్యాలో నేనుచేసిన ప్రకటనకు వేరే అర్థములేదు."

పైవేసవిలో మిత్రమండలి అట్టి చర్యకైకొనిన స్టాలినుకు సంతృప్తికలుగునా అని అడుగగా ఆ ప్రశ్నకు విల్కీగారు ఏమియు చెప్పలేదు.

"రెండవరంగం విషయమై నా త్వరకు ఆధారము, నేను పర్యటనమొనర్చిన దేశముల నేతాధికారులందరును తెలిపిన అభిప్రాయము. తుదకు మిత్రమండలికి విజయము నిశ్చయమే. కాని ఎంతమందిని బలియియ్యవలెను, సకాలమున ఏపనిచేసిన పైనికనష్టము తగ్గును ఈమొదలగువిషయములు ఆలోచనీయములు.

#### సంచారోద్దేశ్యము

మిత్రమండలి దేశములన్నిటి ఉద్దేశ్యము ఆదర్శము ఒకటే అని నా సంచారమువల్ల గ్రహింపడినది. అదికాక రూజ్వెల్టుగారు ఒప్పచెప్పిన కొన్నికార్యములను నిర్వహించుటకుకూడ ఈ సంచారమును తలపెట్టితిని. ఆకార్యము లేవియో నేను బహిరంగ పరుపజాలను.

యుద్ధములో శీఘ్రవిజయము అనంతరం శాశ్వతమైనశాంతి సంపాదించు మార్గమేది యని యన్వేషించుటకూడ నాసంచారము యొక్క ముఖ్యోద్దేశ్యమై యుండెను. అందుకు సంబంధించిన అనేక నూతనవిషయములను తెలిసికొని రాగలిగితిని. అని వారు తెలిపిరి.

#### రూజ్‌వెల్టుతో సంభాషణ

నేను వాషింగ్టనునగరంలో విల్కీగారు రూజ్‌వెల్టుగారిని కలిసికొనిరి.

టార్‌మినార్ పాలిషు మిక్కిలిప్రసస్తమైనది

FRENCH POLISH
FOR POLISHING FURNITURE
MADE FROM DENTURED SPIRIT
SIMPLEX
CHARMINAR BRAND
REGD. MANUFACTURED BY SIMPLEX D. & P. CO TRADE MARK

నైజాంస్ డొమినియనులకు సోల్ యేజంట్లు
నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

## టెండరులు

అనంతపూర్ డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీరు దిగువ వాటికి టెండర్లు కావాలి.

(1) జయమంగలినదికి అడ్డముగా వంతెన కట్టుటకు.

(2) శుకారతినదికి అడ్డముగా బ్రిడ్జి కట్టుటకు

సీమెంటు గచ్చుకుబదులు సుర్కిగచ్చు నున్నపుగచ్చు వేయుటకు యెస్టిమేట్లు మార్చబడ్డవి. 1942 అక్టోబరు 30-వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అనంతపూర్ డిస్ట్రిక్టుబోర్డు యింజనీర్ గారికి చేరేటట్లు టెండర్లు పంపుకోవాలి. టెండరు డాక్యుమెంట్లు మొత్తాలనిమ్యాలు ఒక్కొక్కదానికి రెట్టుకు రు 10 ల వంతున చెల్లించి దిగువ వారివద్ద తీసికొనవచ్చును.

అనంతపూర్, 12-10-42. | (సం.) ఆర్. కృష్ణస్వామి, డిస్ట్రిక్టుబోర్డు యింజనీర్.

## ప్రకటన

ఇందువల్ల సమస్తమైనవారికి తెలియ చేయునది యేమనగా:—చిలకలూరిపేట గ్రామంలో కొప్పరావూరి వెంకటసుబ్బారాయుడు అండ్ లక్ష్మయ్య అను పేర్లతో జరిగించుచున్న మా కొట్లో భాగస్తుడుగా యుండిన గ్రంథి వెంకటసుబ్బారాయుడు ది 2-10-1942 తేదిన సరుకుల ఖరీదుకని చెప్పి రు. 551 పైకం తీసుకునినర్సారావుపేట వెళ్లి యుండి సరకులు ఖరీదుచాయకుండా వచ్చి ఆ సొమ్ము అపహరించవలెననే దురుద్దేశ్యముతో లేని పోని పేచీ మాటలు అందరితో చెప్పుచూ కొట్టువద్దకు రాకుండ కొట్టుపనులు చూడకుండా యుంటూయున్నందున సదరు జాయంటువ్యాపారం 3-10-42 తేదీన ఆపివేసినాము. గనుక సదరు కొట్టుమీద మాకు యివ్వవలసిన బాకీదార్లు యవరు న్నూ ఆయన పరంగా సొమ్ము యివ్వగూడదనిన్ని కోస్తాలను మా పేరుమీద ఖర్చు వ్రాసుకుని ఆయన పరంగా సరుకు గాని రూపాయిలు గాని యేమి యివ్వగూడదనిన్ని అట్లా యిచ్చిన యడల మా ఫరం జవాబుదారీ యంతమాత్రం యుండదనిన్ని ఇందు మూలముగా తెల్పడమైనది.

కొప్పరావూరి వెంకటసుబ్బారాయుడు.
కొప్పరావూరి లక్ష్మయ్య.


శ్రీ పండిత మల్లంపల్లి భైరవమూర్తి పంతులుగారి

ధన్వంతరి

"భావి గ్రామపునర్నిర్మాణమునందు తోడ్పడ గలదని ఆశించుచున్నాను." ఆచంట లక్ష్మీపతి చెల నూ. 5 (పోస్టేజి గాక).

తగ్గింపు:—నవంబరు 15-వ తేదీలోపున ఆర్డర్ల నిచ్చువారికి రు. 4 (పోస్టేజి గాక)

మల్లంపల్లి సదాశివశర్మ,
దక్షిణపుపిఠి, ఏలూరు.

చర్మాసబ్బులు

వాడుడు.

"ఇందులో క్రొవ్వు చేరదు. ఇవి చేపోత సబ్బులు. పూర్తిగా స్వదేశీవి.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రిలవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

చ్యవనప్రాసలేహ్యం

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొదలగువాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అందు కో. ఆయుర్వేదసమాజం, పెరిగేపి, సెల్లారుజిల్లా.


## గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి 1942 సం॥ అక్టోబరు 16 శుక్రవారం

శు॥ ప రా 7-53 పూసా రా 1-46 వర్జ్యం ప 12-28 మొ 1-52 కు.

శు॥ అష్టమి అక్టోబరు 17 శనివారం

శు॥ అ సా 5-32 ఉ సా రా 12-9 వర్జ్యం ప 9-14 మొ 10-44 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ అక్టోబరు 15 తేదీ గురువారము


## చైనాలో ప్రత్యేక హక్కులు

చైనాలో తమకు గల ప్రత్యేక హక్కులను వదలుకొనుటకు సంసిద్ధతను దెలుపుచు బ్రిటిషు—అమెరికా ప్రభుత్వము లిటీవల గావించిన ప్రకటన ఆ ప్రభుత్వములపై ప్రపంచ దేశములయందు సదాభావమును కలుగజేసెను. కాని, ఈ విషయమున బ్రిటిషు విదేశాంగ కార్యదర్శి యగు రిచార్డులాగారు కామన్సు సభయందు నిన్న కొన్ని ప్రశ్నలకు సమాధాన మొసగుచు దెలిపిన వివరములు, పై సద్భావమును కొంతవరకు తగ్గించునట్లు నిశ్చయము. బ్రిటను అమెరికాలును, ఇతరపాశ్చాత్య దేశములును, గత నూరువత్సరములలో, దుర్బలమగు చైనాపై యుద్ధముఖి స్థాపించియు, బెదరించియు, ఇతరవిధములగు ఒత్తిడులను సాగించియు, అనేకవిధములగు ప్రత్యేక ఆర్థిక, వాణిజ్య, రాజకీయహక్కులను నెలకొల్పుకొనినవి. చైనా ఇట్టి హక్కులకు దారితీసిన పాశ్చాత్య దేశములలో మొదటిది బ్రిటిషు ప్రభుత్వము. 1837 లో చైనాప్రభుత్వము తమదేశములో "నల్లమందు" అభ్యాసమును వ్యాపారమును నిషేధించినపుడు, బ్రిటిషుప్రభుత్వము దానిని ధిక్కరించి నల్లమందు వ్యాపారము యథేచ్ఛగ సాగించుకొనుటకుగాను చైనాపై యుద్ధమును సాగించెను. ఆ యుద్ధమున చైనా ఓడిపోవుటచే, బ్రిటిషు ప్రభుత్వమునకు హాంకాంగ్ నొసగుటయేగాక, అనేకవిధములగు వాణిజ్యహక్కులనుగూడ ఒనగి సంధిచేసుకొనవలసివచ్చెను. తరువాత అపుడపుడు, బ్రిటనును ఇతర పాశ్చాత్య దేశములును చైనాపై సాగించిన యుద్ధముల ఫలితముగ నీ ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక హక్కుల నధిక మొనర్చుకొనుటయె గాక, "ఎక్స్ట్రా టెరిటోరియలు" హక్కులను గూడ నెలకొల్పుకొనిరి. 1400 వత్సరమునకు దరిమిలాను బ్రిటను మొదలగు పాశ్చాత్య దేశములతోబాటు జపాను గూడ, చైనాలో నిదే విధమగు ప్రత్యేక హక్కులను సంపాదించుకొనినది.

చైనాలో విదేశీయులకు ప్రత్యేక హక్కుల నొసగు నీ సంధిపత్రముల నన్నిటిని గూడ, చైనా ప్రజలు 'అక్రమ మగు' ఒడంబడికలుగనే పరిగణించుచు వానిని తొలగించుకొనుటకు ప్రయత్నించుచుండిరి. గత మహాసంగ్రామానంతరము 1921-22 లో జరిగిన వాషింగ్టను కాన్ఫరెన్సులో చైనాయందు గల ప్రత్యేకహక్కులను గురించి విచారించుట కొక కమిషను నియమింపబడి ఆ కమిషను 1926 లో కొన్ని సూచనలు జేసినను యిప్పటికిని ఆ సమస్య పూర్తిగ పరిష్కారము గాలేదు. విదేశీయులనుభవించుచున్న ఈ ప్రత్యేకహక్కులవలన, చైనాదేశము పారిశ్రామికముగను ఆర్థికముగను తలదెత్తుకొనుట అసాధ్యమగుచున్నది. చైనావాణిజ్యమును విదేశీయుల చేతులనుండి దేశీయులు సాధించుకొనుట ఇంచుమించు అసంభవమగుచున్నది. ఈ ప్రత్యేక హక్కులను ఇంకను అధికమొనర్చుకొనుటకు విదేశీయులలో ఏర్పడిన పోటీలలో చైనా ప్రజల విషయ మాలోచించువారే కన్పించుట లేదు. జపాను చైనాపై దాడులు సాగించి, ఆక్రమించుకొనుచుండుటకు ఈ పోటీలే చాలవరకు కారణ మనుట అతిశయోక్తిగాదు.

ఈ ప్రత్యేకాధికారములలో "ఎక్స్ట్రా టెరిటోరియలు" హక్కులు చైనా ప్రజలకు చాల తలవంపులుగ నున్న విషయము నిజమే. ఈ హక్కులవలన—బ్రిటను అమెరికా మొదలగు పాశ్చాత్య దేశములవారు చైనాయం దెట్టినేరము లొనర్చినను, చైనా న్యాయస్థానములయందు విచారణచేయబడుటకు వీలులేదు. తమతమ ప్రభుత్వము లా దేశమున నెలకొల్పుకొనిన రాయబారకార్యాలయాధికారులే విచారణ చేయవలెను. చైనాప్రభుత్వము గావించు న్యాయశాస్త్ర చట్టములును శిక్షాస్మృతులును వీరికి వర్తింపవు. తమ దేశములలో తమ ప్రభుత్వములు గావించు చట్టములు మాత్రమే వీరికి వర్తించును. అనగా చైనాయందుండు విదేశీయులు చైనా ప్రభుత్వాధికారమునకు అతీతులన్న మాట. స్వతంత్రప్రభుత్వ మెద్దియు, తమదేశమునందలి విదేశీయుల కిట్టి మిరహాయింపు నొసగదు. కస్టమ్సు, రైల్వేలు, సైనికవ్యవహారములలో నూకొన్ని హక్కులీ దేశములకు గలవు. ఈ స్థితి చైనా జాతీయ ఆత్మగౌరవమునకు గండ్డలిపెట్టుగనున్నది. బ్రిటను అమెరికా లీ ప్రత్యేక హక్కులనిపుడు వదలుకొనుటవలన—చైనా జాతియు, చైనాప్రభుత్వమును తమ జాతితో సరిసమానమైనదను సిద్ధాంతము మాత్రము అంగీకరించిరి. కాని ఇదివరకు తాము ఆక్రమించుకొనిన చైనాయందలి భూభాగములనుగాని, దీవులను గాని, ఆర్థిక పారిశ్రామిక హక్కులను గాని వదలుకొనలేదు. వానిని గూడ వదలుకొనువరకును, చైనాకును బ్రిటను—అమెరికాలకును గల వివాదాంశములు పరిష్కారము గావు. తమ కిదివరకు జరిగిన అన్యాయములు, మిత్రరాజ్యములు సంబంధించినంతవరకైనను నడలింపబడె నని చైనాప్రజలు సంతసింపజాలరు.

## చికియాంగు రాష్ట్రంలో పోరాటం

### హైనానుదీవిలో జపానువారి బందోబస్తు

సుంకింగు, అక్టోబరు 14:—

చైనాలోని చికియాంగు రాష్ట్రములోని లాంచీమీదను వూయీమీదను చైనా సేనలు దండెత్తి పోరాటము సాగించుచున్నవి.

హైనానుదీవి ఇండోచైనాకు సమీపంగా ఉన్నది. అచటిరేవులను జపానువారు కట్టుదిట్టంగా నిర్మించి బందోబస్తు చేయుచున్నారు. ఆ దీవిని జపానువారొక పెద్ద యుద్ధనౌకాశ్రయంగా చేయుచున్నారని చైనా సైనికాధికారి యొకడు చెప్పెను.

## జర్మనులకు ప్రతికూల పరిస్థితులు

### స్టాలినుగ్రాడులో వర్షముల ప్రారంభం

### జర్మనుల దండనప్రయత్నముకూడ భగ్నమైన తర్వాత రష్యనులు దెబ్బతీసెదరు

గ్రాజ్నికిపడమర భీషణమగు శత్రువిజృంభణం

స్టాకుహోం, అక్టోబరు 14:—

**స్టాలిన్గ్రాడును పట్టుకొనుటకు శత్రువు మరల యత్నము ప్రారంభించెను కాని ఇది ఫలింపు నవకాశములు లేవు. దీనినికూడ విఫలముజానిచ్చి, బాగా అలసిపోయియుండు శత్రువుపై బలమైనదెబ్బ కొట్టుటకు రష్యనులు తరి వేచియున్నారు.**

మాస్కో, అక్టోబరు 15:—

గ్రాజ్నికి పడమర మజ్దాక్ ప్రదేశములో జర్మనులు క్రొత్త సేనలను కూడతీసికొని భయంకరముగ దాడులు మొదలుపెట్టినట్లు రష్యను రేడియో ప్రకటించెను.

### స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, అక్టోబరు 14:—

జర్మనుల విజయకాంక్షను భగ్నము చేయుటకై రష్యనులు స్టాలిన్ గ్రాడు నగరముతోపలను, నగరమున కుత్తరమునను ప్రచండముగా యుద్ధం సాగించుచున్నారు.

### రష్యనుల ఉద్దేశ్యము

నగరములోను వాల్గా తీరమున చుట్టు ప్రక్కలగల ఇతర స్థలములలోను జర్మనుల ప్రాబల్యమునకుండ వారిని డాన్ నదివరకు వెనుకకు తరుముట, రష్యనుల ఉద్దేశ్యమై యున్నది.

### రష్యనుల కార్యక్రమము

స్టాకుహోం, అక్టోబరు 14:—

స్టాలిన్గ్రాడుయుద్ధము, ఫలితము నిర్ణయమగు స్థితికి వచ్చినది. మొదటిమాటు సంరంభము సిద్ధి గాంచకపోవుటచేత, నగరమును పట్టుకొను నిమిత్తం రెండవ పర్యాయము ప్రయత్నమును శత్రువు ప్రారంభించుచున్నాడు. త్వరలో శత్రుదాడులు మరల భీషణ మగునని ఎన్నవచ్చును. కాని రష్యను లిప్పటినుండి అందుకు తగిన ప్రతిక్రియలు తీసికొనుచున్నారు. శత్రుదాడులు మమ్మరము కాకముందే తిరుగుదాడులు మొదలుపెట్టిరి. ఈ తిరుగుదాడులు, నగర ఆక్రమణమునకు జర్మనుల రెండవ సంరంభమును ఎదుర్కొనుటకు మాత్రమే. కాని రష్యనులు ప్రధానబలములను ఇంకా కంగుకు నిలువగా జాచియుంచిరి. ఈ జర్మను సంరంభము వ్యర్థమై, నగరము తమవశము కాసేరదని శత్రువు నిరాశచెసికొని నిరుత్సాహి యైనతర్వాత ఈ ప్రధాన బలములను ఫురికొల్పి, శత్రువును చావ మోదుట వారిసంకల్పము. కొద్దిరోజులుగా యుద్ధము స్తంభించుటవల్ల ఏర్పడిన వ్యవధిని వీరు బాగా ఉపయోగపరచుకొనిరి.

### నగరమున కుత్తరమున

నగరమున కుత్తరమున డాన్ వాల్గాల మధ్య యుద్ధము జరిగినది. నగరసమీపమున కండ్లచేత పగిలియున్న ఒక కొండ జర్మను శవములతో నిండి శ్మశాన వాటిక వలె కనుపించుచున్నది. మనుష్యుల శవములతోపాటు తునుకలై చెదరియున్న టాంకులును భయము కొలుపుచున్నవి. టాంకు సహాయముతో తలపడిన ఒక శత్రుసేనను రష్యనులు ఒక అడవిప్రదేశములో పూర్తిగా ఓడించిరి.

### నగరములో

వాల్గానదిలో నున్న రష్యను యుద్ధనావలు ప్రయోగించు ఫిరంగిగుండ్లు శత్రువును హింసించుచు నగరములో పోరుచున్న రష్యను కాల్బలములకు మహోపకార మొనరించెను. నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశములోను కోటప్రదేశములోను ఫిరయుద్ధములు చెలరేగెను.

బరువైన క్రొత్తఫిరంగులను రష్యనులు తెచ్చినట్లు జర్మనులుప్రకటించినవార్తలలో కలదు.

ఫిరంగులు మాటిమాటికి శబ్దించుచున్నవి.

### ముఖ్యభవనములనుండి శత్రువును వెడలనడమట

మాస్కో, అక్టోబరు 14:—

వందమంది జర్మనులలో 80 మందిని సంహరించి ఒక స్కూలుభవనమును రష్యనులు స్వాధీనపరచుకొనిరి. మూడురోజులుగా ప్రాణములకు తెగించి పోరి, ముఖ్య వీధులలో ప్రముఖస్థాన మాక్రమించుకొనియున్న నాలుగంతస్తుల మేడను పట్టుకొనిరి. ఈ మేడలో జర్మను లుంచిన ఒక బరువైన ఫిరంగి రెండుచిన్నఫిరంగులు వారివశమైనవి.

### చిత్రమగు పోరాటం

ఒకభవనములోక్రింది భాగము శత్రువశమందుండెను. శత్రువు మెట్లుఎక్కి పైకిరాకుండ మూడవఅంతస్తును రష్యనులు కాపలాకాయుచుండిరి. ఇంతలో ప్రక్కఇంటి కప్పుమీదనుండి క్రొత్త రష్యను సైనికు లీ భవనపు మూడవ అంతస్తును చేరుకొనిరి. అదివరకున్న రష్యనులును క్రొత్తగా వచ్చినవారును కలసి క్రిందకుదిగి తమను ముట్టడించిన జర్మనులను తుడిచిపెట్టిరి. ఈ విధముగా ఇంటి కప్పులమీదను ఇళ్లలోను, అతి విచిత్రముగా అతి ఘోరముగా పోరాటములు సాగుచున్నవి.

ఒకచోట ఒకశత్రుపటాలములో అధిక భాగం నాశనమయ్యెను. శత్రువు తనవశమైనదని సంతసించిన నగరభాగములలో కూడ ఇళ్లశిథిలములలో నేర్పుగా దాగికొనియున్న రష్యనుసైనికసమూహములు అప్పుడప్పుడు బయటపడి విభ్రాంతి కలిగించుచున్నటుల జర్మనులే ఒప్పుకొనిరి.

### రష్యను ప్రకటన

స్టాలిన్గ్రాడులో శత్రుకాల్బలమును టాంకులను అనేకసార్లు తరలించినట్లు రష్యను ప్రకటనలో కలదు.

### జర్మనులకు బలము చాలదు

లండను, అక్టోబరు 14:—

గతవర్షపు బలికాలములోను, ఈ వర్షము యుద్ధములోను జర్మను సైన్యములలో సమర్థులగు వారందరును మృతినొందుటవల్ల, స్టాలిన్గ్రాడును లాగికొనుటకు జర్మనులకు యిప్పుడు చాలినంతబలము లేదనియు, యెప్పటికిని యుద్ధము ముగియునట్లు కనబడకపోవుటచేతను తుదకు మిత్రమండలి విజయమందు సూచనలు స్పష్టముగా గోచరించుచుండుటచేతను జర్మనవిజయములు జర్మను ప్రజలలో ఉత్సాహమునుకాక విసుగుదలను నిరాశను మాత్రమే పురికొల్పుచున్నవనియు బర్లిను నుండి వచ్చిన ఒక జాబీ అధికారి ఒక దక్షిణ అమెరికా ప్రముఖునితో ఫ్రాన్సులో చెప్పెను.

### రష్యను పత్రిక ఉద్బోధ

మాస్కో, అక్టోబరు 14:—

"జర్మను సైనికసంహారమును విడువకుండ కొనసాగించవలెను. విజయమున కదియే తారకమార్గము". అని ఇజ్వెస్టియా అను రష్యనుపత్రిక సైనికులను ప్రబోధించుచున్నది.

> **వాకబాకు అరెస్టు**
>
> మాస్కో, అక్టోబరు 14:—
>
> స్టాలిన్గ్రాడు, కాకసస్ రంగములలో జర్మను సర్వసేనానిగా పనిచేసిన వాకబాక్ గారిని హిట్లరు తన కేంద్ర స్థానమునకు పిలిపించి అరెస్టుచేసెనని ఒక వార్త వచ్చినట్లు రష్యాప్రభుత్వ వార్తాసంఘము ప్రకటించుచు, ఈ వార్త ఇంకను సరిగా గ్రహింపబడలేదని తెలియజేసెను.

### కాకసస్‌రంగం

మాస్కో, అక్టోబరు 14:—

కాకసస్ తూర్పుభాగమున గ్రాజ్నికి పడమర మజ్దాకు ప్రదేశములో తమసేనలలో సందుచేసికొనిన శత్రువుతో రష్యనులు పెనగుచున్నారు. ఒక శత్రుసైనికదళమును, శత్రు సప్లయిలును ధ్వంసమైనవి.

కాకసస్ పడమరభాగమున నవరాసిస్కుకు ఆగ్నేయమున కాకసస్ పర్వతములను ఇంకను శత్రువు దాటలేదు. కడచిన 24 గంటలలో రష్యనులే ముందుకుపోయి ఒకకొండను ఒకగ్రామమును లాగికొనిరి. వీరిలో చాలామంది నాకాదళసైనికులు. 1500 మంది శత్రుసైనికులు ఇచ్చట మృతిపొందిరి. ఇంకొకచోట వెయ్యిమంది రుమేనియనులు మరణించిరి. యుద్ధభూమి విస్తృతముగానుండి భయము కొలుపుచున్నది. రష్యనులు ఒక పట్టణములో ప్రవేశించి కొన్ని దినములనుండి జర్మను అనుతరుమగొట్టిరి. రోమనులతో శత్రువు గావించు తిరుగుదాడులు పని చేయుటలేదు. జర్మనుల ఆక్రమణములో నున్న కోస్తాభాగముపై ఒక నౌకాదళసేన దాడిచేయుటకు మందుగండ్లు నిలువను నాశనము చేసికొంతమందిని ఖైదీలుగా పట్టుకొని తేనేమునుగా తిరిగివచ్చెను.

మజ్దాకులో 60 టాంకులరక్షణ గల 3 జర్మను కాల్బలములతో ఘోరమగు యుద్ధము జరుగుచున్నది.

### వరోనెజు రంగం

మాస్కో, అక్టోబరు 14:—

వరోనెజుకు దక్షిణమున డాన్ నదిని దాటివచ్చిన రష్యనులధాటి తాగలేక కొందరకులలోనున్న జర్మనులు పశ్చిమముగా పారిపోవలసివచ్చెను. ఈ రంగంలో తాము పట్టుకొన్నప్రదేశములందు రష్యనులు తమ బలమును బాగా వృద్ధిచేసికొనుచున్నారు.

## క్రైస్తవ నాగరికతకే ఈ పోరాటము

### యుద్ధాశయ ప్రకటనలలో క్రైస్తవ మతప్రస్తావన అనుచితం కాదు

### కామన్సుసభలో ప్రశ్నలకు ప్రభుత్వప్రత్యుత్తరము

లండను, అక్టోబరు 13:—

నేడు కామన్సులో రెజినాల్డు సోరెన్సెను గారు ఒక ప్రకటన చేస్తూ మిత్రమండలి శాంతి ఆదర్శములను అట్లాంటికు చార్టరులో విధించిన షరతుల బట్టియే నిర్ణయింపవలెను గాని, అవి కేవలము క్రైస్తవమతమునకు సంబంధించినవిగా భావింపరాదని చెప్పిరి. వాషింగ్టనులోను, మాడ్రిడులోను ఉన్న బ్రిటిషు ప్రతినిధులు హాలిఫాక్సుప్రభువు, సర్ సామ్యూలుహోరు యుద్ధఫలితముగా క్రైస్తవ నాగరికత స్థాపించవలెనను ధోరణిలో నిశ్చయించుచుండిరని ఆయన ఆక్షేపించెను.

విదేశాంగశాఖ సహాయమంత్రి రిచార్డులాగారు ప్రత్యుత్తర మిచ్చుచు నిట్లు చెప్పిరి: "బ్రిటిషు ప్రభుత్వ యుద్ధఆశయములు అట్లాంటికు చార్టరులో స్పష్టీకరింపబడినవి. ఆ చార్టరు క్రైస్తవమత ధర్మసిద్ధాంతముల మీదనే ఆధారపడియున్నదని తలంచెదను. మిత్రమండలి పక్షమున పోరాడుచున్న దేశములు చాలవరకు తాము క్రైస్తవ నాగరికత కోసము పోరాడుచున్నా" రనే సిద్ధాంతాన్ని త్రోసివేయుటకు వీలులేదను అభిప్రాయము తెలిపిరి.

కన్సర్వేటివుసభ్యుడు వింటర్టను ప్రభువు మాట్లాడుతూ మహమ్మదీయ ప్రముఖులకు చాల మందికి యీవిషయమున అపోహలు గలవని చెప్పి యింకొకసారి యిందునుగూర్చి చర్చకు దెచ్చునటుల తెలియచేసిరి.

లండన్, అక్టోబరు 14:—

బ్రిటెను యుద్ధాశయముల సందర్భమున 'క్రైస్తవమతము' అనుమాట నుపయోగించుటయందలి యౌచిత్యమునుగూర్చి నేడు కామన్సుసభలో సారెన్సనుగారొక ప్రశ్న వేసిరి.

ప్రశ్న:— మిత్రమండలి దేశములు మతవిషయమున భిన్నాభిప్రాయములు కలిగియుండుటచేతను, అనేకలక్షల యూదులు, హిందువులు, మహమ్మదీయులు, బౌద్ధులు, నాస్తికులు మున్నగువారు యుద్ధనిర్వహణమునంగు తోడ్పడుచుండుటచేతను, మిత్రమండలివారి యుద్ధశాంతి ఆశయములు అట్లాంటికు చార్టరులో పొందుపరుపబడిన విశాల భావముల కనుగుణముగా నుండవలెను గాని, క్రైస్తవమతమునకు గాని, మరే మతమునకు గాని సంబంధించి యుండరాదని మీరు బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులకు సూచించెదరా? అని సారెన్సనుగారడిగిరి.

ప్రత్యుత్తరము: ఇట్టిసూచన గావింపజాలను. బ్రిటిషుప్రభుత్వమువారి యుద్ధాశయములు అధికారరీత్యా అట్లాంటికు చార్టరులో పొందుపరుపబడినను బ్రిటిషు ప్రభుత్వమువారి యితర ఆశయములవలె అట్లాంటిక్ చార్టరు గూడ విశాలమైన క్రైస్తవమతసిద్ధాంతములక్రిందికేవచ్చునని సారెన్సనుగారంగీకరింతురని తలతును, అని విదేశాంగసహాయమంత్రి రిచర్డులాగారు చెప్పిరి.

### క్రైస్తవ నాగరికతకై పోరాటము (!)

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు రిచర్డులాగారిట్లు చెప్పిరి:—

మిత్రమండలివారి పక్షమున చేరి పోరాడుచున్నవారిలో నధికసంఖ్యాకులు తాము క్రైస్తవనాగరికతకై పోరాడుచున్నామను సిద్ధాంతమునకు భిన్నముగా చెప్పరు. దని నేను తలపను.

## రష్యాలో జర్మను జలాంతర్గామి నిర్మాణము

లండను, అక్టోబరు 14:—

నల్లసముద్రములో పనిచేయుటకువలయు, జలాంతర్గాములను యితర యుద్ధనావలను జర్మనులు రష్యాలో తయారుచేయుచున్నారు. జర్మను కార్మికులను యంత్రసామగ్రిని ఇందుకుగాను రష్యాకు పంపిరి.

## గ్వాడాలు కెనాలు యుద్ధం

### వాయువ్యభాగంలో జపానుసేనలు దిగుట

జపాను నౌకల నష్టం

వాషింగటను, అక్టోబరు 15 —

జపానువారలు యీ నెల 13 తేదీని గ్వాడాలుకెనాలు దీవిలో అమెరికనుల వశమందున్న విమానాశ్రయముపై ఫిరంగులను కాల్చెను. 15 తేదీ ప్రాతఃకాలమున జపాను సేనలు గ్వాడాలు కెనాలుదీవి కోస్తా ఉత్తర భాగములో దిగెను. అని అధికార ప్రకటన గావింపబడినది.

గ్వాడాలు కెనాలుదీవిలో జపానుసేనలు క్రొత్తవి అధికముగా దింపబడుచున్నవని అధికారరీత్యా అమెరికనుప్రభుత్వం ప్రకటించెను.

### ప్రభుత్వప్రకటన

అమెరికా నౌకాశాఖాధికారులిట్లు ప్రకటించుచున్నారు. సాలమనుదీవులలో చేరిన గ్వాడాలు కెనాలు దీవిలోని తూర్పు భాగంలో గత ఆదివారంనాడు అమెరికను సేనలు దిగి అచటి అరణ్యప్రాంతములను ఆక్రమించియుండెను. కెండురోజులు పోరాడినపిమ్మట అమెరికను సేనలు అచట దిగగల్గెను. యీ పోరాటంలో జపాను సైన్యమునకు చాలా నష్టము కలిగెను. అమెరికను సైనికులు గ్వాడాలు కెనాలు దీవిలోని తూర్పు భాగమందు దిగియుండగా, జపానుసేనలు ఆ దీవిలోని వాయవ్యభాగములో దిగెను. ఈ విధంగా ఆ భాగంలో జపానుసేనలు దిగుటయందు వారిఉద్దేశ మేమనగా, గ్వాడాలు కెనాలులోని నౌకాశ్రయమును, విమానాశ్రయమును ముట్టడించి పట్టుకొని సాలమను దీవులలోని అమెరికను బలమును అణగద్రొక్కవలె నని జపానువారు ఆలోచించుచున్నారు.

### జపాను నౌకా నష్టాలు

ఈ క్రొత్త పోరాటములలో యీ క్రింది జపానునౌకలు మునుచుబడెను. ఇదివరకు ప్రకటింపబడిన శత్రునౌకానష్టములో ఇవి చేర్చబడి యుండలేదు. ఒక పెద్ద జపాను క్రూయిజరు మునుచబడెను. ఒక మధ్యస్థైజాబర్తకనావ మునుచబడెను. ఒక చిన్నస్థైజాబర్తకనావ మునుచబడెను. ఒక చిన్న టాంకరు మునుచబడెను.

ఒక పెద్ద కిరసనాయిలు నావ వెడగొట్టబడెను. ఒకమధ్యరకం సరకు రవాణానావ వెడగొట్టబడెను. మరొక కిరసనాయిలు నావకూడా బహుశః వెడగొట్టబడెను. ఒక చిన్నతైస్తనావ మునుచబడెను.

## "దునియా మానే" ప్రారంభోత్సవం

ఏషియాటిక్ పిక్చర్సువారి రెండవచిత్రం "దునియామానే" ప్రారంభోత్సవం శ్రీ సౌండు స్టూడియోలో జయప్రదముగా జరుపబడినది. డైరెక్టరు మజహర్ ఖాన్, "దునియామానే" కథకులు మున్షీ అజీజ్ గారి సమక్షములో కొన్ని సీన్లను తీసిరి. మున్షీ అజీజ్ గారు యిదివరలో "ఆదీమ్" "దునియా-న-మానే" కథలువ్రాసి ఖ్యాతి పొందినవారు. "దునియామానే" కథను మున్షీ అజీజ్ గారు ప్రత్యేకముగా డైరెక్టరు మజహర్ ఖాన్ గారి కొరకు వ్రాసిరి

పై చిత్రము తెలుగు హిందీభాషలలో తీయబడును. (జ. వి)

## కడపటి వార్తలు

### ఒరిస్సా ఎసెంబ్లీ డిప్యుటీస్పీకరు అరెస్టు

కటకము, అక్టోబరు 15 —

ఒరిస్సా ఎసెంబ్లీ డిప్యుటీ స్పీకరగు శ్రీ నంద కిషోర్ దాసుగారు డిఫెన్సురూల్సు నందలి 129 సెక్షనుక్రింద అరెస్టు చేయబడిరి. (యు. ప్రె)

### పూనాలో స్త్రీలపై నేరారోపణ

పూనా, అక్టోబరు 15:—

మిసెస్. జయబాయి లాలిజోషీ, మిసెస్ భాగీరథిబాయి తంబల్ గార్లపై కొల్హాపూరు పోలీసులు దేశరక్షణ నిబంధనలు సెక్షను 35, 38 క్రింద ఇండియను పినలు కోడు సెక్షను 426 క్రింద నేరారోపణలు గావించియున్నట్లు కొల్హాపూరునుండి సమాచారం తెలిసెను. (అ. ప్రె)

## శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిపై కేసు

### నెల్లూరులో విచారణ

ఖాదీభక్తులు గాంధి ఆశ్రమ స్త్రీల అరెస్టులు

(మా విశేషతులవద్దనుండి)

నెల్లూరు, అక్టోబరు 14:—

నేటిదినము నెల్లూరు సబ్‌డివిజనలో మేజిస్ట్రేటు స్వామిదాసుగారి యెదుట నిన్న అరెస్టు కాబడిన మాజీ మంత్రి గోపాలరెడ్డిగారిని, నెల్లూరుజిల్లాబోర్డు అధ్యక్షులు వంగల్లు కోదండరామిరెడ్డి గారిని న్యాయపరచిరి. పోలీసువారు ఇండియా-రక్షణ-చట్టముక్రింద ఛార్జిషీటు దాఖలు చేసిరి. విచారణ ప్రారంభింపబడెను.

### కోదండ రామరెడ్డిగారిపై కేసు

శ్రీ కోదండ రామరెడ్డిగారిపైన తేబడిన నేరములో వారు బాంబే కాంగ్రెసు తీర్మానమును బలపరుచునని పంచాయితీ బోర్డులను కోరుచు, తమ దస్కతుతో జారులువ్రాసి యుండెనని ఆరోపింపబడెను. ముద్దాయియగు కోదండ రామరెడ్డిగారు, తాను కరపత్రములను పంపనది వాస్తవమని ఒప్పుకొనిరి. కాని తాను నేరస్థుడు కాడని చెప్పిరి. క్రాసుచేయలేదు. ఇతనిపై ఇండియారక్షణ చట్టములో 38 (5) 34 రూల్సుప్రకారము నేరారోపణము గావింపబడెను.

తీర్పునకు రేపటిదినమునకు (15-10-42) వాయిదా వేయబడెను.

### శ్రీ గోపాలరెడ్డిగారి కేసు

శ్రీ గోపాలరెడ్డిగారు నిన్నటిసాయంత్రము సర్కిల్ ఇనస్పెక్టరుగారగు ఎం. ఎల్. తామస్ గారిచే మూలపేటలో తమ యింటిలో, ఇండియారక్షణచట్టముక్రింద అరెస్టు కాబడిరి. వీరును పంచాయితీబోర్డులను, బొంబాయి కాంగ్రెసు తీర్మానము నామోదింపు దని కోరెననియు, అందుకై కరపత్రములను ప్రచురించి పంచిపెట్టెననియు, ఇండియారక్షణచట్టముక్రింద 38(5) మరియు 39(6) చార్జీచేయబడిరి.

పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరు గారు సాక్ష్యము చెప్పుచు, వీరు కరపత్రములను ప్రకటించి పంచిపెట్టిరని చెప్పిరి.

### గోపాలరెడ్డిగారి క్రాసు

గోపాలరెడ్డి:-మద్రాసు గవర్నమెంటు చే, ఆల్ ఇండియా కాంగ్రెసు తీర్మానము నిషేధింపబడినదా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:-ఆ విషయము మాకు తెలియదు.

గో॥ రెడ్డి:-అఖిలభారత కాంగ్రెసు మహాసభ ఇండియా ప్రభుత్వముచేతగాని, మద్రాసు ప్రభుత్వముచేతగాని నిషేధింపబడినదా?

సర్కిల్ ఇనస్పెక్టరు:-మాకు తెలియదు.

గో॥ రెడ్డి:-నెల్లూరు జిల్లాకాంగ్రెసు సంఘము నిషేధింపబడినదా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:-(జవాబులేదు).

గో॥ రెడ్డిగారు:- తనకు తెలిసినంతవరకు వైసంస్థ నిషేధింపబడలేదని మాజిస్ట్రేటుగారితో చెప్పిరి.

(తిరుగా ఇన్‌స్పెక్టరుగారితో) ఆల్ ఇండియా కాంగ్రెసుతీర్మానము ఇండియా రక్షణ చట్టముక్రిందికి వచ్చునా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:-పై తీర్మానము ఇండియా రక్షణచట్టము క్రిందికి వచ్చును.

గో॥ రెడ్డి॥ అఖిలభారత కాంగ్రెసు తీర్మానము, ప్రజాబాహుళ్యమును, వారి పైఖరిని మార్చగల్గినదా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:—మార్చగల్గునని తాను తలచెదను.

గో॥రెడ్డి:- (సర్కిల్ ఇన్‌స్పెక్టరుతో) ఈ తీర్మానము ప్యాసుచేసిన మున్సిపాలిటీ, డిస్ట్రిక్టుబోర్డుల సభ్యులు అరెస్టుకాబడిరా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:—ఈ విషయమై నాకు సమాచారము తెలియదు. నెల్లూరులో, మున్సిపాలిటీలోగాని, డిస్ట్రిక్టు బోర్డునకుగాని సంబంధించిన సభ్యులు అరెస్టు కాబడలేదు.

గో. రెడ్డి:- పంచాయతీబోర్డు సభ్యులను వేడుట తప్పిదమని మీరు తలంతురా?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:— మీరుచేసిన అబులు ఇండియారక్షణ చట్టము క్రిందికి వచ్చును.

మళ్ళీ కోర్టువారు కొన్ని ప్రశ్నలను అడిగిరి. రెడ్డిగారు తాను కరపత్రములను అనేక పంచాయితీబోర్డులకు పంపినది వాస్తవమని చెప్పిరి. అందుపై మేజిస్ట్రేటుగారు రెడ్డిగారిపై ఇండియా రక్షణచట్టము క్రింద 38 (5) మరియు 38 (5) మరియు 38 (10) రూల్సుక్రింద నేరారోపణలను గావించిరి. ధీర్యాదియైన రెడ్డిగారు తాను నేరస్థుడు కాదని చెప్పిరి. పిమ్మట తాను క్రాసుపరీక్ష చేయమని చెప్పిరి. కోర్టు కేసును తీర్పునకై రేపటికి (15-10-42) వాయిదా పెరిగి.

### అంగలూరులో అరెస్టులు

గుడివాడ, అక్టోబరు 14:—

గుడివాడ పోలీసుఇన్‌స్పెక్టరుగారు కవుతరము పోలీసు సబుఇన్‌స్పెక్టరుగారు అంగలూరు గ్రామవాస్తవ్యులైన 28 గురిని కైక్ల రాకపోకలకు టెలిగ్రాములకు ఆటంకము గలిగించినందుకుగాను అరెస్టుచేసి గుడివాడ సబుజైలునందు ఉంచిరి. చెలసాని జాగభూషణము అనేయం. యల్. సి. దుగ్గిరాల వెంకటేశ్వరరావు, త్రిపురనేని రాధాక్రిష్ణయ్య, పొట్టపరరాధ, చాపరాలరాధ, చాపరాల సుబ్బారావు, త్రిపురనేని సుబ్రహ్మణ్యం, వీరమాచనేని వెంకటేశ్వరరావు, త్రిపురనేని బలరామయ్య, కంతేటి కాళి విశ్వనాథం సుప్త, గొట్టిపాటి వీరరాఘవస్వామి, దుగ్గిరాల వెంకటరత్నం, దుగ్గిరాల శివాజిరావు, గొట్టిపాటి రమేశచంద్రశేఖరరావు, పొప్పరంగారావు, శ్యామదు దశరథరామయ్య, మూల్పూరి శోభేశ్వరరావు, వీరపనేని సోమశేఖరరావు, త్రిపురనేని వీరప్రసాదరావు, చలసాని జాగభూషణము (శేరీకల్వపూడి) చెలసాని సత్యనారాయణ (శేరీకల్వపూడి)

### డోకిపర్రులో గాంధిజయంతి అరెస్టులు

కవుతరము పోలీసు సబు ఇన్‌స్పెక్టరుగారైన కమాల్ అహమ్మదు సాహెబుగారు గాంధిజయంత్యుత్సవముల సందర్భమున 144 సెక్షను నుల్లంఘించుచూ జెండాలు పుచ్చుకొని జాతీయగీతములు పాడుచూ డోకిపర్రు గ్రామవీధులందు నగరసంకీర్తన ముచేసినందున ఈక్రింది 6 గురిని అరెస్టుచేసి గుడివాడ సబుజైలునందుంచిరి. పురిటిపాటి సత్యనారాయణరెడ్డి, పామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రావులపాటి కృష్ణారెడ్డి, మర్రివాడ శేషారెడ్డి, రామరెడ్డి కోటిరెడ్డి, పురిటిపాటి రామమూర్తిరెడ్డి వీరు 7-10-42 తే అరెస్టుచేయబడిరి.

### స్త్రీల అరెస్టు

గుడివాడ సబుడివిజనలు కోర్టుకు పోయి మేజిస్ట్రేటుగారిని రాజీనామా నీయమని కోరినందుకు గాను గుడివాడ పోలీసువారు కొమరవోలు గాంధి ఆశ్రమవాసులైన మల్లోహరమ్మ, కస్తూరిబాయి, లీలావతి, అమృతమ్మగార్లను అరెస్టుచేసి కైకలూరు సబుజైలుకు పంపిరి.

### గూడూరులో అరెస్టు

గూడూరు, అక్టోబరు 11:—

గూడూరు డివిజను మైకాపనివారి సంఘం అధ్యక్షులు యస్. వి. రంగాబాత్యులు గారిని నేటిదినం ఉదయం పోలీసువారు డిఫెన్సుచట్టంక్రింది అరెస్టుచేసిరి.(యు.ప్రె)

### కాకినాడ ముద్రాపకులకు శిక్షలు

కాకినాడ, అక్టోబరు 14:—

కాకినాడ నియోగ్కిపి అండు కో (ముద్రాశాల) యజమాని, కంపోజిటర్ శ్రీ మాజేటి సూర్యనారాయణమూర్తి, సారగడ గున్నయ్యగార్లకు దేశరక్షణ నిబంధనలు 38 (6) క్రింద ఒక్కొక్కరికి ఒక్కొక్క సంవత్సరము కఠినశిక్ష విధించుచు కాకినాడ సబు డివిజనలు మేజిస్ట్రేటుగారు నిన్నటి రోజున తీర్పుచెప్పిరి. ముద్రాశాలలో ఆక్షేపణీయ మగు కరపత్రములు దొరికెనని ముద్దాయిలపై నేరము.

### తిరుపతిపట్టణ కాంగ్రెసు అధ్యక్షునికి శిక్ష

తిరుపతి, అక్టోబరు 14: —

తిరుపతి పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు శ్రీ వి. శంకరయ్యగారికి, ఈ దినము చంద్రగిరి జాయింటు మేజిస్ట్రేటు శ్రీ జేక్సుగారు దేశసంరక్షణ చట్టము క్రింద 1 సం॥ కఠిన శిక్ష విధించిరి. ఇతనికి ఏ క్లాసు యిచ్చి ఆలిపురమునకు తీసుకొనిపోయిరి.

ఇతడు ఆగస్టునెల 14 వ తేది తిరుపతిలో యొక సభలో మాట్లాడినారు. అప్పటి నుండి అతడు రిమాండులో యుండెను.

### పత్తికొండలో అరెస్టు

పత్తికొండ, అక్టోబరు 14:—

నిన్నమధ్యాహ్నం నిషేధకరపత్రములు పత్తికొండ తాలూకాఫీసులో పంచినందుకు పోలీసువారు అరెస్టుచేసిరి. శ్రీ చంద్రమౌళిగారి యిల్లు సోదాచేసిరి. ఏమియు దొరకలేదని తెలియుచున్నది. ఈ దినం పోలీసువారు శ్రీ చంద్రమౌళిగారిని దోకుకు తీసుకొనిపోయిరి.

13 తేదీన తోరణాల ఈశ్వరయ్య ఇంటిని అనుమానముపైన పోలీసువారు సోదా చేసిరి. ఏమియు దొరకలేదు.

### అమరవర్ల గోపాలరావుగారి విడుదల

నరసారావుపేట, అక్టోబరు 14:—

ఘంటూరు 30 దినముల క్రిందట గుంటూరు వాస్తవ్యులు శ్రీ అమరవర్ల గోపాలరావుగారిని పల్నాడుతాలూకా గురజాలలో శ్రీ. పి. కోడు 151 కక్షన్ క్రింద అరెస్టుచేసి, యిచ్చటకు తీసుకొనివచ్చి వారిని స్థానిక సబ్ జెయిలునందుంచిరి. కానివారిపైన యేచిత్రమైన నేరముమోపకనే వారము రోజులక్రింద వారిని పోలీసువారు తిరిగి గురజాలకు తీసుకొనిపోయి అచ్చట విడుదల జేసిరి.

మద్రాసు హైకోర్టు:

## వితంతువుకు దత్తు అధికారము

### దత్తుపుత్రునికిఆస్తిలోభాగము

(ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు, న్యా॥కృష్ణస్వామిఅయ్యంగార్)

చెన్నపురి, అక్టోబరు 12:—

ధర్మమరణానంతరం, హిందూ కుటుంబసభ్యుడు చెందిన వితంతువు దత్తుచేసుకొనిన, దత్తపుత్రునికి జాయింటు కుటుంబపు ఆస్తిలో భాగముగలదా అనప్రశ్నవచ్చిన లెటర్సు పేటెంటు అప్పీలులో న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

### కేసు వివరాలు

మధురజిల్లా వాస్తవ్యుడగు రామస్వామి పిళ్లకు నలుగురు కుమార్లు కలరు. అందు 1927 లో ఇద్దరు చనిపోయిరి. 1929 లో తండ్రి చనిపోయెను. మిగిలిన కుమారు లిరువురూ ఆస్తిని పంచుకొనిరి. అనంతరం 1937 లో చనిపోయిన కుమార్ల తాలూకు వితంతువులు దత్తుచేసుకొనిరి. వారి తాలూకు దత్తపుత్రుడు ఒకడు ఆస్తిలో తన కుమార్లవ తండ్రుల వలసినదిగా దావాతేగా మధురలోని సబ్‌కోర్టు జిల్లాకోర్టులవారు డిక్రీనిచ్చిరి. దానిపై ప్రతివాదులు హైకోర్టుకు అప్పీలు చెయ్యగా న్యా॥ వెంకటరమణరావు శాయదుగారు క్రిందికోర్టు తీర్పును భాయపరచిరి.

### న్యాయమూర్తుల తీర్పు

దానిపై ప్రతివాదులు హైకోర్టులో లెటర్సు పేటెంటు అప్పీలును దాఖలు చెయ్యగా న్యాయమూర్తులు దానిని కొట్టివేయుచు హిందూ ధర్మశాస్త్రము ప్రకారం దత్తు పూర్వము పరిస్థితుల పరికించవలసియున్నదనియు, తండ్రి చనిపోయినతరువాత పుట్టిన వానియొక్కగాని, ఉనికి తెలియని భాగస్వామియొక్కగాని, మతము మార్చుకొన్నవాని వారసులుపుత్రుల యొక్కగాని ఇతర భాగస్వాముల యొక్కగాని హక్కుల తెలిసే, దత్తుపుత్రుని హక్కులు ఆస్తియందున్నవనిరి. ఈ కేసుసందర్భమున పంపిణీ జరిగినను దత్తుడు అతనిభాగము (½) కోరుటకు అర్హుడైయున్నాడనిరి.

## ముగ్గిరికి ఉరిశిక్ష

(న్యా॥ మాకెట్, న్యా॥ కింగ్)

చెన్నపురి, అక్టోబరు 13:—

కడప సెషన్సుజడ్జిచే హత్యాపరమున నిర్దోషులుగ విడువబడిన, కమలాపురం తాలూకా పొట్లదుర్తి వాస్తవ్యుడు చెలమశారాయణ, ఉప్పర పెద్దసుబ్బిగాడు, ఉప్పర చెంచన్న అనువారల కేసులో రాష్ట్రప్రభుత్వం తరపు దాఖలుచేయబడిన అప్పీలుకు న్యాయమూర్తులు అనుమతినిచ్చిరి.

### కేసు వివరాలు

గత డిసెంబరు 25 వ తేదీన చింతకుంట నాగన్న అనువానిని ముద్దాయిలు పూర్వవైరమున హత్యచేసిరను నేరారోపణపై ముద్దాయిలు దోషులని అసెసర్లు అభిప్రాయపడగ సెషన్సు జడ్జి భిన్నాభిప్రాయమును చెలుపుచూ వారిని నిర్దోషులుగ విడచిపుచ్చిరి. దానిపై ప్రస్తుత అప్పీలు హైకోర్టులో దాఖలుచేయబడెను.

### తీర్పు

న్యాయమూర్తులు అప్పీలు లో తీర్పునిచ్చుచు పదరు కేసులోని సాక్ష్యమునకు జడ్జి పెడ అర్థమును తీసివేసనియు, కేసును సరిగా పరికించిన ముద్దాయిలు ముగ్గురూ నేరస్థులని తెలియగలదనియు, చెలుపుచూ ముద్దాయిలకు ఉరిశిక్షను విధించిరి.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. తిరపునారాయణ గారు, శ్రీ ఎన్. కోటేశ్వరరావు ముద్దాయిల తరపునను వాదించిరి.

## మైనరు బాలికల అపహరణ కేసు

మదరాసు, అక్టోబరు 12:—

అనేక మైనరు బాలికలను ఎత్తుకొనిపోయి, పెండ్లిచేసుకొనె వరులకు వారిని అమ్మిన నేరమునకై శివశంకర మొదలిని, బెజవాడ వాస్తవ్యుడు వెంకటస్వామి నాయుడును యింకా 7 మందిని ముగ్గురు స్త్రీలను సహా మూడవ రాజధానిమేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామ నాయుడుగారు నేడు సెషన్సు కమిటుచేసిరి. ముద్దాయిలు యీ నేరమును 1940 ఫిబ్రవరి, 1942 ఏప్రిలు మాసము మధ్యకాలమున గావించిరి. వారు పలుచోట్ల మైనరు బాలికలను అపుడపుడు అపహరించి వారిని పైవరాబాదు సంస్థానమునకు తెలుగు జిల్లాలలోను పలువురు అమ్మినట్లు ఆరోపణ గావింపబడెను. ప్రాసిక్యూషను తరపున 74 సాక్షులు విచారింపబడిరి.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ సి. వి. అరుణగిరి మొదల్యార్లు, సబ్ యిన్‌స్పెక్టరు యం. ఏ. బసితాల్లు క్రైమబ్రాంచి పోలీసు డిప్యుటీ కమిషనరు శ్రీ ఏ. వి. పాత్రోగారి ఆజ్ఞాయిక్రింద నేరమును ఆదుకోపట్టిరి.

## విజయదశమి నిర్ణయము

### ఆదివారమే విజయదశమి

పత్తికొండ, అక్టోబరు 14:—

శ్రీ పరం శంకరశర్మగారి పిట్లు వ్రాయునున్నారు —

ఈ సంవత్సరము ప్రతి పంచాంగము అశుద్ధమగుటచేత ఇచ్చటనున్నవి విజయదశమి మరల ఆదివారమని కొందరు, సోమవారమని కొంద రనుచున్నారు. పంచాంగకర్తలు యెవరికి ఇష్టమున్నట్లు వారువ్రాసియున్నారు. ఇందులో "శమీపూజ" ప్రధాన విషయము. అయ్యదియే విజయదశమి సిద్ధాంతులు దర్మశాస్త్ర ప్రమాణముసే ఆచరింపజేయవలయును. పంచాంగమున అదినిర్ణయమిట్లున్నది —

ఆశ్వయుజ శు॥ అది ౨౦-౨౦ శ్రవణం ౪౧-౫౯ ఆశ్వయుజ శు॥ ౧౦ సోమ౧౯-౨౫ భని ౩౮-౪౭ ఏతంస్థితే శ్రవణయుక్తాయా నవమ్యాం భానువాసరే విజయదశమీతిథి నిర్ణయః తదుక్తం నిర్ణయసింధౌ = సాంవ ద్వితీయదినే శ్రవణయోగాభావే. పూర్వాగ్రాహ్యా ఇతియాపూర్వాన్వయమీయుక్తాతస్యా పూజ్యాపరాణితా ఇతి నవమీ శేషయుక్తాయాం దశమ్యాపరాణితా ఇతి, ఈ విధముగ శాస్త్రప్రకారం యోచించిన ఆదివారమే విజయదశమి అని స్థిరమగుచున్నది. సర్వులు శాస్త్రప్రమాణముసే గైకొని ఆదివారమే విజయదశమి ఆచరింపుదురు సోమవారం నేయుటసంభవమని నా యభిప్రాయము.

## బరంపురంలో బియ్యంసప్లై ఏర్పాటులు

బరంపురం, అక్టోబరు 11:—

బరంపురం మ్యునిసిపాలిటీలో బియ్యం సప్లయిచేసేవిషయములో క్రొత్తపద్ధతి అమలులో పెట్టారు. అన్నివార్డులలోను బియ్యం అమ్మే సెంటర్సు ఏర్పాటుచేశారు. ప్రతి వ్యక్తికి సెలకు 7½ శేర్లు, ప్రతి పెద్దవారికి సెలకు 15 శేర్లు చొప్పున అమ్ముటకు నిశ్చయించి ఆప్రకారమే అమ్ముచున్నారు. ఈ క్రొత్తపద్ధతి ప్రకారం బియ్యపు గిరాకి చాలావరకు తగ్గింది. (స్వ. వి.)

## ద్వీపాంతరవాసం

(న్యా॥ మాకెట్, న్యా॥ కింగ్)

నెల్లూరు సెషన్సుజడ్జిచే హత్యాపరాధ నేరారోపణ సందర్భమున ద్వీపాంతరవాసశిక్ష విధించబడిన షేక్ బాదర్, ఆబ్బూరి లక్ష్మయ్య, గంట పేరయ్య, మాలెపాటి లింగయ్యల క్రిమినల్ అప్పీలులో న్యాయమూర్తులు తీర్పు నిచ్చిరి.

1941 సెప్టెంబరు 8 వ తేదీన ఆత్మకూరు తాలూకా బిల్లుపాడు కాకివాయి గ్రామాల మధ్య వడ్లమూడి బుచ్చిబాయుడు అనునతనిని రివాల్వరుతో కాల్చి తీవ్రముగ గాయపరచి ముద్దాయిలు హత్యకు కారకులైరని ప్రాసిక్యూషను కథనము. సెషన్సుజడ్జి ముద్దాయిలకు ద్వీపాంతరవాసశిక్ష విధించిరి.

అప్పీలులో న్యాయమూర్తులు మొదటి ముద్దాయి నిర్దోషి అనుచూ 2, 3, 4 ముద్దాయిలు నేరస్థులనుచూ శిక్షను భాయపరచిరి.

## ఘట్టరు ప్రకటన

(1-వ పేజి తరువాయి)

మును వహింపలేకపోతిమి. సమయంబట్టి అవసరానికి తగినట్లుగా సంచరింపలేకపోతిమి. ఈ నిష్పక్షపాతత్వమునకు సంబంధించిన బ్రిటిషు నాయకులు యిపుడు అవసరమైనవాతావరణమును సృష్టింపలేరు. అందుకు తగినవారిని పట్టవలెను. అంతేకాదు. బ్రిటిషు జాయకత్వముగూడ నూత్న మార్గమున భావించవలెను. జనకటిబొస్తరుగా అధికారగుర్తత్వముతో బిర్రబిగిసి ఉంటామంటే యీ కాలానికి తగదు. రాజకీయరంగాలలో భారతమంత్రులే బాధ్యత వహించి ముందుకు రావలెను. వారతులజేయుటకు దగిన బలము మన మీయ ప్రయత్నించవలెను. వారును యుద్ధోత్పత్తికి ప్రోత్సాహకరముగనుండు విధానముతో పనిచేయవలెను. ఇంతేగాకుండ యుద్ధము మూలముగా మితవ్యయమునకు నేర్పడిన అవకాశములకు తగినట్లు సంఘము నభివృద్ధిజేయవలెను. ఈ పద్ధతులమీద మనము సంచరించినయెడల ఇండియావిషయములో మనము పోయిన తప్పుదారి ఒక్కసారి బాగై సద్భావ మేర్పడునని పెద్ద ఆశపెట్టుకొను. అయినను ఇది తగినపని. ఇందువలన మనము ఆదివరలో సంపాదించిన గౌరవమునకును ప్రస్తుతభాగ్యతకును దగినట్లుగా సంచరించినవార మగుదుము. అంతేగాకుండా యీ పద్ధతి నవలంబించినందువలన మన ప్రతిష్ఠ నిలువగలదు. భారతదేశములో అన్నిపక్షములవారును వారిలో వారు ఒప్పందము కుదిరికకు వచ్చి భారతస్వపరిపాలనము స్థాపించుటకు సాధ్యమైన పరిస్థితి గల్గుటకు మనము సహాయము జేసినవాడమగుదుము.

గిరిజాబలాబాంధవ సర్వరోగహర తైలము మహాతైలము ఆర్థ సెల్సుకి బొట్టుకు ఇట్టి వ్యాపారములో వ్యాపార ౩౦ శా 0-2-0 కమీషన్ సం॥ ఇంపాక ౩ 3/- అర్థ సం॥ శా 1-4-0 ఆత్రేయాశ్రమం, ద్వారపూడి, తూ॥గో॥

జ్యోతిషము

శ్రీ ప్రశ్నలు వ్రాసి కథనములోయుంచి పీర్లకు పంపిన పదిమహిమచే ఫలితములను వ్రాసి మీ సీర్లకథరు పంపుటకు రు. 1-8-0. పండిత, నేమాని సోమేశశర్మ, శ్రీ భరద్వాజీ జ్యోతిషాలయం, పెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

సుఖమైన నిద్ర

శాస్త్రీయంగా కనిపెట్టినది "వెస్టన్" మేలుకొనియున్నవారికిగాని నిద్రపోయున్నవారికిగాని యిస్తే ఒక్కగంట బాగా నిద్ర పడుతుంది. ఒకగంటకంటె ముందుగా మేలుకోవాలంటే "రెక్షన్" వాడవలసినది.

"వెస్టన్" ఒక బుడ్డి వెల రూ 2/-
"రెక్షన్" " " " 2/-

మరా—ఇది వాడితే నుండె నేమి జబ్బు లేదు. యీవేళే వాడిచూడండి 3-(2-94)

Western Medical Academy,
P B 2, Rawalpindi.

కాశ్మీర్

అన్నివిధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులకు అనాయాసముగ పనిచేయును.

అన్నిచోట్ల దొరకును.

శ్రీధరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

మధుమేహము
మూత్రవ్యాధులకు
యెక్సూరన్ (EXURON)

గనేరియా
(సమస్త సెగలకు)
గన్‌రన్ (GUNRON)

దివ్యమైన ఔషధములు. వైద్యాధులకు యింత నిశ్చయమైనవి మరొకటిలేదు. మందులు పాపులన్నింటిలో దొరకును. లేదా మాకువ్రాయండి. విన్నపీసా అ. 9/-మాత్రమే.

శివ్రన్ అండ్ కో, తణుకు.

వేడీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రి విరచితము. సమస్తధాతుల ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్ప ఔషధయోగములు అభివర్ణింపబడినవి. ఇంగ్లీషువైద్యము వనస్పతిచికిత్సయందు గుణములు ప్రయోగములు తెలుపబడినవి.

కలియుగాబ్దము సరస్వతీ-పవర్ ప్రెస్ రాజమండ్రి - అని వ్రాసేది.

శత్రువులమీద బాంబులవర్షం కురిపించేటప్పుడు

ఆ బాంబువై

మీపేరు నంతకముచేయటానికి వీలులేకపోతే బాంబులను వేసేవిమానాలను కొనటానికైన మీరు సహాయపడవచ్చును

కాబట్టి

గవర్నరు యుద్ధనిధికి ధనమివ్వండి.




ఒకటోసంబరు సంఘవిరోధి

సంఘానికి చెదపురుగు-గూండా!

మన గౌరవానికి కళంకం,

మన స్వాతంత్ర్యానికి ప్రతిబంధకం.

దొంగ, వినాశనకారి, హంతకుడు—

ప్రజల నధికంగా పీడిస్తాడు,

ప్రభుత్వాన్ని చాలా తక్కువగా బాధిస్తాడు.

దుర్మార్గంచేసి వాడు తొలగిపోతాడు—

పోలీసులూ, సిపాయిలూ వస్తే

బాధపడేది నిరపరాధి.

ఈ బాధలు అంతేకొంటారని మీరు కోరరా?

పత్రికలో అపకీర్తిపడ్డాం కదవు, అతకలుంచక తరచుగా, అన్నం అమ్మే అవకాశమూలేదు, దుర్మార్గులే. వైద్య సహాయ కలదుకు ఎవరూ, పాకశాలలూ, సుందరంపేటలూ, పోస్టాఫీసులూ నిత్యాలంకారాలు. వింతగానూ, పేదలన్నా, భూమిపట్టాలూ మొదలైనవాటికి సంబంధించిన కోర్టులు నాశనంకావటం.

గూండాలను నిరోధించండి

ఈ అరాజకాన్ని, కేవల ప్రభుత్వం కంటె, మనకు మనమే జయప్రదంగా నిగ్రహించగలము.

GPU. 54. TG.

## కరాచి రిజర్వుబాంకి ఎదుట పికెటింగు

### మనుభూమి అల్లరులు-బీహారు ప్రభుత్వ ప్రకటన

పార్వర్డ్‌బ్లాకు కోశాధికారి అరెస్టు

(అసోసియేటెడ్ ప్రెస్)

కరాచీ, అక్టోబరు 14:—

కరాచీలో రిజర్వుబ్యాంకివద్ద నేడు వుదయమున ఛాలాముంది వలంటీరులు స్త్రీలను, పురుషులను పికెటింగుచేశారు. పోలీసువారు ముగ్గురుపురుషులను 8 మంది స్త్రీలను అరెస్టుచేశారు. వీరిమీద కేసుచేశారు.

### ముస్లిములప్రార్థన కాలంలో-కరపత్రాలు పంచిపెట్టబడుట

మొన్న కరాచీలో ఎయిడులో బక్రీదు సందర్భంలో ప్రార్థనలను చేయుటకు పెక్కు వేలమంది ముసిములు సమావేశమైనారు. ఆ సభలో 30 మంది పచ్చి "ఈ పవిత్రదినమున భారత స్వాతంత్ర్యము కొరకు మీ భందరున్ను ప్రార్థనలను చేయగోరుతాము" అని అచ్చు వేయబడిన కరపత్రములను పంచిపెట్టారు. అక్కడవున్న వారి కందరికిన్ని అత్తరువులను రాసారు.

### మధ్యరాష్ట్రములు:

ఛార్వర్డు బ్లాకు కోశాధికారి అరెస్టు

వార్ధా, అక్టోబరు 10:—

నిన్నరాత్రి వార్ధాలో భారత ఫార్వర్డు బ్లాకు కోశాధికారిని అతని బంగళాలో అరెస్టు చేశారు.

### రైల్వేప్రమాదము- ప్రభుత్వప్రకటన

రాజకోట, అక్టోబరు 10:—

వధ్వానులోవున్న పొలిటికలు యేజెంటు యీలాగు ప్రకటించాడు.

రైలుమార్గమునందలి ఫిషుబోల్టులను దాపస్సయిఖలను యెవరో తీసేసినందున యీనెల 10వ తేదీ రాత్రి 12½ గంటలకు వీరాంగముకు వెళుతున్న గూడ్సుట్రెయిను వధ్వాను జంక్షనుకున్ను, బాలారోడ్డుకున్ను మధ్య పట్టాలుతప్పి తొలగింది. నిండుబళ్లు అరున్ను, ఖాళీబళ్లు ఆరున్ను బోర్లబడ్డాయి. ఎవరికిన్ని గాయాలు తగులలేదు.

### బెంగాలురాష్ట్రం:

సారాదుకాణములకు నిప్పు

కలకత్తా, అక్టోబరు 14:—

హింగబాదు గ్రామమునకు రెండుమైళ్లదూరములోవున్న గోపాలపూరులో నాటు సారా గంజాయి దుకాణములను తగులబెట్టినట్లు తెలిసింది.

### తెయిలులో దుర్గాపూజ

మాల్దాలో జయిలులోవున్న సత్యాగ్రహఖయిదీలలో హిందువులందరున్ను జయిలులో దుర్గాపూజ చేయుటకు జయిలు అధికారులు వారి కన్నిసౌకర్యములను కలుగజేశారు

### సమష్టి జుర్మానాలు

హుగ్లీజిల్లాలో 12 గ్రామాలమీద రు 6400 లుసమష్టి జుర్మానా వేయబడెను.

### ఉత్కళం:

అరెస్టుల వెుత్తము

కటకం, అక్టోబరు 14:—

నేడు యిక్కడ సెక్రటేరియటులో విలేఖరులతో ప్రభుత్వ ప్రతినిధి యీలాగు చెప్పాడు.—

విచారణలేకుండా జయిలులో వుంచుటకు ఉత్కళంలో యిప్పటివరకు 229 మందిని అరెస్టు చేశారు. వీరిలో 15 మంది అసెంబ్లీ సభ్యులు. వీరినందరిని 26 నిబంధనకింద అరెస్టుచేశారు. 129 నిబంధనకింద మరి 34 మందిని అరెస్టు చేశారు. ఈనెల 12 వ తేదీతో ముగిసిన వారంలో 22 నుండిని 26 వ నిబంధనకింద అరెస్టుచేశారు. వీరిలో యిద్దరు అసెంబ్లీ సభ్యులు. వీరితోచేరి వెుత్తం 229 మంది.

### పోలీసు కాల్పులు - ప్రభుత్వవిచారణ

ఉత్కళంగవర్నరు వెంటనువారు నేడిలాగు ప్రకటన చేశారు.—

"గత నెల 26 తేదీని బాలసోరుజిల్లాలో ఈరందర్ద పోలీసువారు గుంపుమీద తుపాకులను కాల్చవలసి వచ్చింది. అందువల్ల ఇక్కిలి చొచ్చుమంది చనిపోయారని కొరతనంవారికి తెలిసింది. అక్కడికి వెళ్లి దీనిని గురించి విచారణ చేయుటకు దొరతనంవారు ఇ. సి. ఆస్సోరాగే (సి. ఎస్. ఐ., సి. ఐ. ఇ. ఐ. సి. ఎస్. కి విన్యూకమిషనరు) గారినిన్ని, ఉత్కళం పోలీసు యిన్‌స్పెక్టరు జనరలు ఇ. ఏ. బో. పార్కిను (సి. ఐ. ఇ, జి. పి.) గారినిన్ని నియమించారు. పీర్దరున్ను కలసి విచారణను త్వరలోనే ప్రారంభిస్తారు. వీరికి సహాయము చేయుటకు సి. ఎస్. జా (ఐ. సి. ఎస్.) గారిని కార్యదర్శిగా నియమించారు.

### ఢిల్లీ:

కంచరగాడిదల వూరేగింపుకేసులో శిక్ష

ఢిల్లీ, అక్టోబరు 14:—

గతనెల 20 వ తేదీని ఢిల్లీలో లక్ష్మీరాం బ్రామను (వయసు 30 యేళ్లు) శివకుమార బ్రామను (22 యేళ్లు) అనేవారు 12 కంచరగాడిదల వూరేగింపును జరిపినందుకు వీరి నిద్దరినిన్ని పోలీసువారు అరెస్టు చేశారు. నేడు విచారణ జరిగింది. వీరి కిద్దరికిన్ని అరేసి నెలలు ఖైదు వేయబడెను. వీరినిద్దరినిన్ని ఆనాడు చాందినీచౌకులో గంటస్తంభంవద్ద అరెస్టుచేశారు. గాడిదలను వాటియజమాని కిచ్చివేశారు.

### అసాం:

సమష్టి జుర్మానాలు

షిల్లాంగు, అక్టోబరు 14:—

అసాంలో దర్రాంగాజిల్లాలో 31 గ్రామాలమీద రు 20000 లున్ను, లఖీపూరు జిల్లాలో 8 గ్రామాలమీద రు 5500 లున్ను సమష్టిజుర్మానా వేయబడెను.

### సంయుక్త రాష్ట్రాలు:

కాశీలో సెంట్రలు హిందూస్కూలువైజుర్మానా

అలహాబాదు, అక్టోబరు 14:—

కాశీలో సెంట్రలు హిందూస్కూలుమీద 100 రూపాయలు జుర్మానా వేయబడెను.

### సమష్టి జుర్మానాలు

ఇళ్లను తగులబెట్టుట, హత్యలు, రిక్షాలను తగులబెట్టుట మొదలైన నేరాలను చేసినందుకు కాశీజిల్లాలో ధనపూరు తాలూకాలో 54 గ్రామాలమీద రు 50,000 లు సమష్టి జుర్మానా వేయబడెను.

### రిక్షాబండివాని ఇంట్లో తీగెలు దొరకుట

కాశీలో చెటుగంజి పోలీసువారు నిన్న రాత్రి వక రిక్షాబండివానిని అరెస్టుచేశారు. వాని యింటిని సోదా చేయగా రకట్టల రాగితీగెలు దొరికాయి. తీగెలను సరికి పనిముట్లుకూడా దొరికాయి. రిక్షాబండి వాళ్లు చాలామంది కలిసి తీగెలను నరుకుతున్నారని పోలీసువారికి తెలిసింది. తక్కినవారి కోసం వారు వెతుకుతున్నారు.

### బీహారు రాష్ట్రం:

మనుభూమి అల్లరులు-ప్రభుత్వప్రకటన

పాట్నా, అక్టోబరు 14:—

ఈ ప్రకటనలో యీలాగువుంది:—

"ఈనెల 7 వ తేదీని మనభూమిలో బందను పోలీసుస్టేషను ప్రాంతంలో బాగా బజారున్ను బందనున్ను మధ్య చాలా మంది ప్రజలు రోడ్డును మూసలగొడుతున్నారని బందను పోలీసుస్టేషనువారికి తెలిసింది. ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కొంతమంది సోల్జరులతో అక్కడికి వెళ్లాడు. వకడు గొడుగు పట్టుకొని వెళుతున్నాడు. వానిగొడుగులో వకగొడ్డలి దొరికింది. అప్పుడే కుమిరు గ్రామంనుంచి వకపెద్ద గుంపు అక్కడికి వచ్చింది. ఆగుంపులో పెక్కు వేలమంది వున్నారు. మేజస్ట్రేటు యెంతచెప్పినా వారు వెళ్లిపోలేదు. వారు సోల్జరులను మేజస్ట్రేటును ముట్టడించారు. తుపాకులను కాల్చవలసిందని మేజస్ట్రేటు ఆజ్ఞాపించినందున సోల్జరులు 8 బారులువదిలారు. గుంపులో ముగ్గురు కిందపడిపోయారు. మరి 20 నిమిషాలలో ప్రజలందరున్ను వెళ్లిపోయారు. అక్కడ గాయాలు తగిలిన వారిద్దరు కనబడ్డారు. మేజస్ట్రేటు వారిని హాస్పిటలుకు పంపాడు.

### బహుమతుల ప్రకటన

భారత విమానదళమునకు చేరిన ముగ్గురు ఆఫీసరులు విమానంలో వస్తూవుండగా బాలాఘాటు రైలుస్టేషనువద్ద వారివిమానము కూలింది. వారిని ముగ్గురిని ఎవరో చంపేశారు. వారిజాడ తెలిపినవారికి రు 5000 లు బహుమతి యియ్యబడునని బీహారు దొరతనంవారు ప్రకటించారు. అది యింకా మూడు నెలలదాకా అమలులో వుంటుంది.

### రు 85000 లు సమష్టిజుర్మానాలు

బీహారులో భాగల్పూరు జిల్లాలో మఖీసలు తాలూకాలో రు 20000 లున్ను, పిరపయింటు తాలూకాలో రు 25000 లున్ను కొలగాంగు తాలూకాలో రు 30000 లున్ను పోర్ట్నాజిల్లాలో ఫత్వా తాలూకాలో రు 10000 లున్ను సమష్టిజుర్మానాలు వేయబడెను.

### ఎంతమంది చేరితే ఊరేగింపు అవుతుంది

పూనా, అక్టోబరు 14:—

పూనాలో ఆగస్టునెల 18వ తేదీని ఇద్దరు కాంగ్రెసువారు వూరేగింపు జరిపారని వారిమీద కేసుచేయబడెను. పూనా మేజస్ట్రేటు వారికి శిక్షవేశాడు. పూనా జిల్లాజడ్జికోర్టులో వారు అపీలుచేశారు. "మేము ఇద్దరము మాత్రమే వస్తున్నాము. మావెంట మరెవరున్ను రావడంలేదు గనక యిది వూరేగింపు కాదు"అని వారువాదించారు. ఎంతమంది వుంటే వూరేగింపు అవుతుందో నిర్ధారణగా తెలుపబడి వుండలేదు. దీనిని బొంబాయి హైకోర్టువారు నిర్ణయించవలెనని జిల్లాజడ్జీ హైకోర్టువారిని కోరాడు. హైకోర్టువారు నిర్ణయించేవరకున్ను కాంగ్రెసువారి నిద్దరినిన్నీ జామీనువిడ విడుదలచేశాడు.

### మహారాష్ట్రం:

టపాసంచులను దొంగిలించుట

బెల్గాం, అక్టోబరు 14:—

ఒక టపా బండ్రోతు బెల్గాం జిల్లాలో సులేభావి రైలుస్టేషనువద్దనుంచి టపాసంచులను అక్కడికి చేరుతగావున్న ఒకగ్రామ పోస్టాఫీసుకు తీసుకొనివెళుతూ వుండగా కొంతమంది అతనిని కొట్టి టపాసంచులను తీసికొనిపోయారు.

### సూళ్లు తగులబెట్టుట

బెల్గాం జిల్లాలో బయటుహంగలు తాలూకాలో తిగడోలీ గ్రామంలో స్కూలును తగులబెట్టారు.

బాన్పూరుతాలూకాలో గంధిగ్వాడులో స్కూలులోని బెంచీలు, కుర్చీలు మొదలైనవాటిని తగులబెట్టారు.

హొందతితాలూకాలో కుసోలీలో స్కూలులోని రికార్డులను తగులబెట్టుటకు కొందరు ప్రయత్నించారుగాని అది కొనసాగలేదు.

బసరుగడులో వకస్కూలును తగులబెట్టారు.

చిక్కమనోలీలో స్కూలులోని రికార్డులన్నిటిని యెవరో తీసుకొని పోయారు.

### రైలుస్టేషనులో టిక్కెటు ఆఫీసును తగులబెట్టుట

అహమదాబాదు, అక్టోబరు 14:—

అహమదాబాదుకు చేరువనున్న కుచేరనగరు రైలుస్టేషనులో టిక్కెటు ఆఫీసును తగులబెట్టారు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

## అల్లరులు అణచుటకై ప్రభుత్వ చర్యలు

### అనధికార విచారణల నిషేధం

బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు

బొంబాయి, అక్టోబరు 14:—

ఈ ప్రకటనలో యీలాగువున్నది:-బొంబాయి రాజధానిలో వాలాజిల్లాలలో అల్లరులనడచుటలో పోలీసువారు మొదలైనవారు అత్యాచారములను చేశారని వాటినిగురించి విచారణ చేయుటకు న్యాయవాది సంఘముల వారు విచారణ సంఘముల నేర్పరచినట్లు తెలిసింది. ఈ సంఘములవారు ప్రభుత్వోద్యోగులకున్ను పోలీసువారికిన్ని పైనిదశమువారికిన్ని ప్రతికూలమైన సాక్ష్యమును సమకూయస్తారని తెలిసింది. వీరిలాగు చేయగూడదు. ఉద్యోగులు అత్యాచారములనుచేస్తే వాటినిగురించి విచారణచేయుటకు దొరతనంవారి న్యాయస్థానములవారే అర్హులు. ఆయా శాఖల అధికారులు వీటినిగురించి వాకబు చేస్తారు. ప్రజల న్యాయవాదులసహాయంతో ప్రభుత్వోద్యోగులమీద న్యాయస్థానాలలో కేసు చేయవచ్చును. ప్రజలు ప్రత్యేక విచారణ సంఘముల నేర్పరచేయెడల చాలా చిక్కులు కలుగుతాయి. ప్రజలకుదురభిప్రాయంకలుగుతుంది. ఈ సంఘాలవారి నిర్ణయాలు నిష్పాక్షికంగా వుండవు. గనుక యీలాటి విచారణ సంఘాలను అడచివేయుట దొరతనంవారికి ముఖ్య కర్తవ్యమై వున్నది.

### బొంబాయి రాజధానిలో బాంబులు

మదరాసు, అక్టోబరు 15:—

ప్రస్తుతము ఎగ్మూరులోనున్న జార్జిటవును కోర్టును మరల జార్జిటవునులో పెనుకటి భవనమునకు మార్చుటకు ప్రభుత్వంనుండి ఉత్తరువు అందియున్నది. ఈ రెండో రాజధాని మేజిస్ట్రేటుకోర్టు జార్జిటవునులో బహుశా రాబోవు సోమవారమునుండి సమావేశమగును.

### బొగ్గు వెూటారులు

మదరాసు, అక్టోబరు 14:—

ప్రైవేటు మోటారు కారులను బొగ్గుగాసు మోటారులుగ మార్చినందున బరువెక్కువైనను అధికం పన్ను విధించబడదని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

### చెన్నపురి ఆంధ్రమహాసభ దసరా ఉత్సవములు

మద్రాసు, అక్టోబరు 15:—

చెన్నపురి ఆంధ్రమహాసభ దసరాఉత్సవములు ఈ నెల 16 తేదీ మొదలు 19 వ తేదీ వరకు జరుగును. 16 వ తేదీన చాచాప్రదర్శనము, 17 వ తేదీన భీష్మ, 18 వ తేదీన కుల్కర్ని పార్టీవారి డాన్సులు ఏర్పాటుచేయబడినవి. 19 తేదీన యావత్ సభ్యసమావేశము ఎన్నికలు జరుగును.

### మదరాసు అసెంబ్లీ సభ్యత్వాలకు రాజీనామా

మదరాసు, అక్టోబరు 14:—

శ్రీ ఏ. బాలకృష్ణచెట్టి, శ్రీ బి. వెంకటరావు బాలిగాగార్లు మదరాసు అసెంబ్లీలో తమసభ్యత్వాలకు రాజీనామా నిచ్చినట్లు యీ వారపు గెజిటులో ప్రకటింపబడెను.

### మదరాసు యూనివర్సిటి యం. యస్. సి. డిగ్రీ

మదరాసు, అక్టోబరు 14:—

శ్రీ యం. బాలకృష్ణనాయరు శ్రీ కే. చంద్రశేఖరన్ గార్లు యం. యస్. సి. డిగ్రీకి అర్హత పొందినట్లు మదరాసు యూనివర్సిటి రిజిస్ట్రారు ప్రకటించుచున్నాడు.

### కార్పొరేషను స్కూళ్లలో పిల్లల హాజరుసంఖ్య

మద్రాసు, అక్టోబరు 14:—

చెన్నపురిలో కార్పొరేషను స్కూళ్లలో హాజరగుచున్న పిల్లలసంఖ్య నిలకడగా హెచ్చుచున్నది. ఈనెల ప్రారంభమునుండి 140 స్కూళ్లలో దాదాపు 26000 మంది పిల్లలు హాజరగుచున్నారు. మొత్తం సంఖ్యలో యీ సంఖ్య నూటికి 68 వంతు.

### శ్రీ॥ శ్రీ॥ పి. టి. కుమారస్వామిచెట్టిగారికై మదరాసు కార్పొరేషను విచారము

మదరాసు, అక్టోబరు 15:—

మదరాసు కార్పొరేషను సంఘం నిన్న సాయంకాలం సమావేశమైనపుడు శ్రీ॥ శ్రీ॥ది. బ. పి. టి. కుమారస్వామి చెట్టిగారి మరణమునకై విచారము తెల్పుచు వారి గౌరవార్థం సభ నాటికి మూయబడెను.

### ఉద్యోగుల మార్పులు

మదరాసు, అక్టోబరు 15:—

కె. వైద్యనాథనుగారు, కడపజిల్లా డిప్యూటీ కలెక్టరుగ నియమించబడిరి. అక్కడ నున్న ఆర్. యస్. మలయప్పనుగారు, బళ్లారి ప్రేజికి డిప్యూటీ కలెక్టరుగ మార్చబడిరి. అక్కడ నున్న మ. అబ్దుల్ ఖాదిరుగారు సెలవు గైకొనిరి.

### సెకండ్ అసిస్టెంటు రిజిస్ట్రారు

మద్రాసు, అక్టోబరు 13:—

అడ్వొకేటు మహమ్మద్ హిదయతుల్లాగారు ఒరిజనల్ సైడ్ సెకండ్ అసిస్టెంటు రిజిస్ట్రారుగ శ్రీ ఎన్. వెంకట్రామన్ గారి స్థానే నియమించబడిరి.

ఈనెల 12 నుండి ప్రతిదినం సాయంకాలం జార్జిటవున్ కొత్వాలు చావడి శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానములో బాపట్లవాస్తవ్యులు శ్రీయుతులు మద్దుల కోటేశ్వరస్వాగారు శ్రీకన్యకాపురాణము హరికథా కాలక్షేపము చేయుచున్నారు. 17 తేదీ వరకు ఈ కాలక్షేపములు జరుగును.

### బంగారు వెండి ధరలు

| | | |
|---|---|---|
| చెన్నపురి, అక్టోబరు 15:— | | 12-30 గం. |
| పవరను 1-కి | (టోకుధర) | 43-14-0 |
| పవరను 1-కి | (చిల్లరధర) | 44-0-0 |
| పెట్లా బంగారు | (తులం) | 59-9-0 |
| గోల్డుమూసా తులము 1-కి | | 58-15-0 |
| సీమవెండి తులము 100-కి | (రెడి) | 107-0-0 |
| బారు వెండి ,, | (వాయి) | |
| వెండి తులం 1-కి | | 1-1-[illegible] |

## సింధు మంత్రివర్గ నిర్మాణము

### నేడు పూర్తియగును

నిన్న ఒకమంత్రి రాజభక్తి ప్రమాణము గైకొనెను

కరాచీ, అక్టోబరు 14:—

నేడు ప్రభుత్వభవనమునుండి ఈ క్రింది ప్రకటన వెలువడినది:—

మంత్రులను నిచాల్‌దాసు వజీరియానీ, రావుసాహెబు మేహరాలీదాసు, పీర్ ఇల్లాహిబక్షువజాలీ, అబ్దుల్‌సత్తార్, పీర్ జాదాగారల రాజీనామాలను ఉదయము గవర్నరు అంగీకరించెను. తరువాత పీర్ ఇల్లాహిబక్షుగారు రాజభక్తి ప్రమాణము గైకొని, సర్ గులామ్‌హుస్సేన్ హిదాయతుల్లాగా రేర్పరుచుచున్న మంత్రివర్గములో చేరెను. పీర్ ఇల్లాహిబక్షుగారు నేడు కార్యాలయమునకు హాజరైరి.

### నేడు పూర్తియగును

కరాచీ, అక్టోబరు 10:—

నేటి సాయంకాలము 5 గంటలవరకు మరెవ్వరును రాజభక్తిప్రమాణము గైకొని మంత్రిపదవి స్వీకరింపకపోయినను హిందూతులా మంత్రివర్గ నిర్మాణము రేపు పూర్తియగునని తలపబడుచున్నది. రెండు మహమ్మదీయ స్థానములలోను, రెండు హిందూస్థానములలోను మంత్రులను చేర్చవలసియున్నది. ఇందులకై ముస్లిమ్‌లీగుసభ్యుల యొక్కయు హిందూసభ్యులయొక్కయు ప్రత్యుత్తరములకై ఎదురుచూచుచున్నారు. నేటిదినం ఈ రెండు పార్టీలు ప్రత్యేకముగ సమావేశమగుచున్నవి. రేపటికి ఈ ప్రత్యుత్తరములు ప్రధానిచేతులలో నుండును.

### శ్రీ సి. రాజగోపాలాచారిగారు

కలకత్తాలో బ్రిటిష్ వర్తకులతో సంభాషణ

కలకత్తా, అక్టోబరు 15:—

నేటిమధ్యాహ్నము శ్రీ సి. రాజగోపాలాచారిగారు మద్రాసునుండి వచ్చిరి. స్టేషనులో ఇండియా మెట్రిపోలిటను ఆచారిగారికి స్వాగత మొసంగిరి. ఇంకా కొంతమంది ప్రజలుగూడ స్టేషనుకు వచ్చిరి. స్టేషననుండి ఆచారిగారు బిర్లాపార్కుకు వెళ్లిరి. కలకత్తాలోనున్న స్వల్పకాలము ఆయన అచ్చట నుండును.

### బ్రిటిష్‌వర్తకులతో సంభాషణలు

నేటిసాయంకాలము ఇండియా మెట్రిపోలిటను భవనమునందలి 'బిషప్సుహాసు'లో శ్రీ రాజగోపాలాచారిగారు ప్రముఖులగు బ్రిటిషు వర్తకులతో రెండుగంటలసేపు మాట్లాడిరి. సంభాషణలు రహస్యముగా జరిగెను.

తరువాత ఆచారిగారు ఛేంబరు ఆఫ్ కామర్సు లెన్సు యూనియనుకు సంబంధించిన హూరాసి అలెగ్జాండరుగారిని చూచిరి.

### స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, అక్టోబరు 14:—

జపాను పట్టుపరికరనుబడునూలు

| | (5 పౌనుల కట్ట) | రు. అ. పై. |
|---|---|---|
| 64/2 నిప్పాన్ చులవకరం | | 24-12-0 |
| జపాను రెయాన్ నూలు | (సింగిలు) | |
| | (10 పౌనుల కట్ట) | 150 (ఏ) |
| తూకి 65-0-0 (150 నెం. 1) | | తోతి స్టాకులేదు |
| 2/150 స్టార్ ఎలిఫెంటు | (10 పౌనులు) | 67-8-0 |
| జపాను రెయాన్ నూలు | (డబుల్సు) | |
| మధురమిల్లు నూలు 20" నెం. | (10 పౌనులకట్ట) | బూడిదరంగు 14-8-0 |
| 40 నెం. | (5 పౌ॥కట్ట) | బూడిదరంగు 10-7-0 |
| 60 నెం | (5 పౌనులు) | బూడిదరంగు 20-12-0 |
| 80 నెం | (5 పౌనులు) | 27-0-0 |

(కోయంబుత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

| | | |
|---|---|---|
| 20 కాచ్చిన్ | (10 పౌ॥ కట్ట) | స్టాకులేదు |
| 20½ కంకోడియా | (10 పౌ॥ కట్ట) | 14-6-0 |
| 40 నెం రంగనిలాస్ | (10 పౌ) | 20-8-0 |
| 40 నెం కామధేను | (10 పౌను) | 20-8-6 |
| 40 నెం కాచిన్ | (10 పౌను) | 20-8-6 |
| 60 నెం పచ్చనీరు | (5 పౌ) | 20-13-0 |
| 60 నెం కాశారి | | 20-12-0 |
| 60 నెం ఇతర రకాలు | (5 పౌ) | 20-0-0 |
| 80 నెం. పచ్చనీరు | (5 పౌనులు) | 27-12-0 |
| 80 నెం. | | 27-6-0 |
| 100 నెం. పచ్చనీరు | ,, | 44-0-0 |
| ,, ఇతర రకాలు | ,, | 42-0-0 |
| 26 నెం | (10 పౌ) | 17-12-0 |
| 30 నెం | ,, | 18-4-0 |
| 32 నెం | ,, | 18-11-0 |

రూ. 10,000 ల గడియారాలు ఉచితము

మా అసలు "జోహ్రా-హుసాన్" (రిజిస్టర్డు) మందు, శరీరంమీద వెంట్రుకలను పోగొట్టుతుంది. మళ్లీ జీవితకాలంలో అచట వెంట్రుకలు మొలవవు. చర్మం సిల్కువలె నున్నగాను, మెత్తగాను అందంగా వుంటుంది. ఒక్క సీసా రు. 1/15/- మూడుసీసాలు రు. 5/-

ఈ మందువ్యాప్తికి ఒక 'ఫాన్సీ మ్యూట్' చేతిగడియారం, ఒక తులం 'లండన్ న్యూగోల్డు' ప్రతి సీసాలోను ఉచితంగా యిస్తున్నాము. మూడు సీసాలను ఒకేపర్యాయం కొనువారికి, నాల్గు ఫాన్సీ చేతిగడియారాలు, నాల్గుతులాల 'లండన్ న్యూగోల్డు' యిస్తాము. పోస్టేజిహూడా ఉచితము. ఈ గడియారం అందానికి గట్టితనానికి పదిసంవత్సరాలు గ్యారంటీ. మరా:—సరకులు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. E (2-118)

LONDON COMMERCIAL CO.,
P. B. 165, (A.D.M.) LAHORE (Punjab.)

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు విల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టస్ట్రీటు, కుంభకోణము. | తిరువినాపల్లి బ్రాంచి: 18, అండార్ పిథి, తెప్పకుళం.

అమ్మాయీ! క్షేమమా?

సకల బాధలను నిర్మూలించుటకు ఇదే ఓషధ నిర్ణయము

మీ రేల సన్నముగాను అందముగాను ఉండగూడదు

అందము చర్మము పైభాగమునే గాక రక్తనాళములవరకు అంటియున్నది. అందమైన కండ్లు, ఆ ముఖలావణ్యము లోపలి ఆరోగ్యము వల్లనే కలుగును. లోపలిఆరోగ్యమునకు, మర్మము బైలుబీన్సు.

కాబట్టి మీకు లావణ్యయుతమైన మనోహరమగు స్ఫురద్రూపకము కావలెనని కోరునెడల, సర్వకాలములయందు ఆరోగ్యముగా నుండవలెనని యిచ్ఛగించునెడల, ప్రతిరాత్రియు రెండు బైలుబీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించుడు.

ప్రతిరోజు 1,000,000 బైలుబీన్సులకుపైగ అమ్మబడుచున్నవి. మందుల వర్తకులందరు బైలుబీన్సును సీసా రూ 1/- కు అమ్ముదురు. ఉచితమైన కాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి ఒకఅణాబిళ్లకూడ పంపుడు.

ఏజంట్లు:— దాదా అండ్ కో., పి. టి. మదరాసు.

బైలుబీన్సు పనిచేయువిధము:-బైలుబీన్సు శుభ్రమైన దుంపపదార్థములనుండి తయారుచేయుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవింపవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుద్ధపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును.

BILE BEANS

బైలుబీన్సు మీకుఆరోగ్యమును, సుఖమును, అందము నిచ్చును.

ఈశ్వర్సు

గనోక్సెల్ | రత్నపురుషలేహ్యం
అన్నిసెగలను తగ్గించును. 24 గంటలలో గుణము. పత్యంలేదు. | నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధిచేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్సు" మరువకుడు. అన్నిషాపులలోదొరకును.
ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

యుద్ధం—మీ భవిష్యత్తు

భవిష్యత్ జీవితంలో ఏనాటి కానాడు బహు మార్పులు కనుపిస్తున్నాయి. అవి ఎవరెవరికి ఎలా వర్తిస్తాయో తెలుసికోవలసిన అవసరం ప్రతివారికి వుంది.

సంవత్సర ఫలితం నెలవారీగా రు. 2-8-0; 5 సంవత్సరములకు నెలవారీగా రు. 7-8-0; పూర్తి జీవితం. (అనేక హంశములతో) రు. 15-0-0. మరా:-జనవతేదీ, పైము లేక జాతకం పంపవలెను. అర్జరుతో పూర్తిసొమ్ము పంపవలెను.

పురుషోత్తమాచారియర్ "రవి జ్యోతిష్ నిలయం" నర్సాపురం, కృష్ణాజిల్లా.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.